
# కెసిఆర్ బతుకమ్మ ఆటకు అభ్యంతరం లేదు



2లో.. మంత్రి పొన్నం ప్రభాకర్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 11, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక

# బతుకమ్మ



2 లో..

జిల్లాలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ ఆటపాటలతో పలు ప్రాంతాల్లో ఆడబిడ్డల సందడి

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ పండుగలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని మన పండుగ మన సంస్కృతికి ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా పేర్కొన్నారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా నగరంలోని జక్కలొద్ది, ఉర్సరంగ లీల మైదానం, చిన్న వడ్డేపల్లి, జెమిని టాకీస్ ముందు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబురాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. పూల వేడుకలో ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ఆటపాటలతో సందడి చేశారు. ఆ పూలనే దేవుడిగా పూజించే బతుకమ్మ పండగ జిల్లా వ్యాప్తంగా జరిగాయి.ప్రతి గ్రామంలో సద్దుల బతుకమ్మ శోభ సంతరించుకుంది.

## రుణాల పంపిణీ

# లక్ష్యం సాదించాలి

16 లో..



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్,అక్టోబర్10,ప్రభాతవార్త:** రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాదించేందుకు బ్యాంకర్లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వారికి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 2024-25కు సంబందించి పంట రుణాలు, స్వయం సహాయక, ఎస్సి,ఎస్టి రుణాలు, త్రైమాసికానికి వెయ్యి కోట్లు కాగా 1137కోట్ల లక్ష్యాన్ని సాదించారని గడువు పూర్తి అయ్యేలోపు పంట రుణ లక్ష్యాన్ని సాదించేలా బ్యాంకర్లు చోరవ చూపాలన్నారు.

## తీరొక్క పూల జాతరలో

# పులకించిన ఊరూ వాడ

అతివల సాంప్రదాయ సందడితో ఆకట్టుకున్న గ్రామాలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



2లో..



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. అతివల సందడితో ఊరు వాడ పులకించిపోయింది. జిల్లాలో గురువారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో పల్లెలన్నీ పూలవనాన్ని తలపించాయి. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం సమీప గోదావరి, చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ







మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 8 రోజులపాటు తీరొక్క పూలతో బతుకమ్మలతో మహిళలు ఆడిపాడారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు మహిళలతో కలిసి కలెక్టర్ పాల్గొని ఆడిపాడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక బతుకమ్మ అని అన్నారు. గౌరీ మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ పండుగను జిల్లా ప్రజలందరు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కలెక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలు ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ సంబరాలను జరుపుకొనుటకు జిల్లా యంత్రాంగం తరుపున చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.





# తీరొక్క పూల జాతరలో పులకించిన ఊరూ వాడ

మొదటిపేజీ తరువాయి

తరువాత మహిళలు ఒకరికొకరు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు, పుడమి తల్లి పులకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిదిరోజుల బతుకమ్మ మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆడపడుచుల కోలాటాలు, పాటలతో ఘనంగా గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు, యువతులు బతుకమ్మను పేర్చి దేవాలయాలు, సమీప కూడళ్ల వద్దకు తీసుకెళ్లి బతుకమ్మ బతుకమ్మ ఊయ్యాలో..ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలతో చిన్నా పెద్దా తేడాలేకుండా ఘనంగా పండుగ జరుపుకున్నారు. దీంతో వాడవాడనా ఎక్కడ చూసిన పండగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు, చిన్నారులు సంతోషంగా ఆడిపాడి పోయిరా గౌరమ్మ.. (పోయిరావమ్మా.. అంటూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



కార్యక్రమాలల్లో మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈనేపథ్యంలో ఎక్కడా కూడా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# సద్దుల సంబురం...

- వెళ్లి రావమ్మా... గౌరమ్మ...
- చివరిరోజు ఆడిపాడి సందడి చేసిన ఆడపడుచులు
- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- చెరువులు, వాగుల్లో నిమజ్జనాలు
- సందడిగా మారిన జిల్లా కేంద్రం



**కొత్తగూడెం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ సంబురాలు గురువారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ సంబురాలతో ముగిసింది... “చుట్టు చుట్టూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... బంగారు బొమ్మ దొరికే ఈ వాడలోనా... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో..” అంటూ మహిళలు ఆడిపాడి చివరి రోజు సందడి చేశారు. తొమ్మిది రోజులు కొలువుదీర్చిన బతుకమ్మ తల్లిని చివరిరోజు ఆడిపాడి నిమజ్జనం చేసి సాగనంపారు. తమను సల్లంగా చూడమ్మ... అంటూ పూజలు చేశారు. చివరిరోజు కావడంతో సాయంత్రం నుంచే వేడుకలు మొదలయ్యాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పండుగ వాతావరణం నెలకొంది. వెళ్లి రావమ్మా... గౌరమ్మ తల్లి అంటూ మహిళలు, ఆడపడుచులు బతుకమ్మకు చివరి రోజు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని గోధుమవాగు, మొర్రేడు వాగు ఘాట్లతో పాటు రుద్రంపూర్, గౌతంపూర్, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ , పాల్వంచ చింతలచెరువు, రాతిచెరువు వద్ద ఉన్న ఘాట్‌ల వద్ద మహిళలు బతుకమ్మలు ఆడిపాడి సందడి చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# కెసిఆర్ బతుకమ్మ ఆటకు అభ్యంతరం లేదు

## పండుగలను రాజకీయం చేయొద్దు

## రైతు రుణ విముక్తికే రుణ మాఫీ : మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

తెలంగాణ బతుకమ్మ పండుగకు కెసిఆర్ ఆడటానికి అభ్యంతరం లేదని మంత్రి పొన్నాం ప్రభాకర్ ఎద్దేవ చేశారు. గురువారం రోజున భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌తో పాటు వివిధ గ్రామాల బతుకమ్మ ఏర్పాటును పరిశీలించి అనంతరం సీనియర్ నాయకులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సోదరి అయినా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీపీ కోడూరి సరోజన నివాసంలో యోగక్షేమములు తెలుసుకొని అనంతరం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలా లేదని అనడం సరికాదని ట్యాంక్ బండ్‌పై కెసిఆర్ బతుకమ్మ ఆట ఆడచ్చని అన్నారు. ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు బతుకమ్మ మగవాళ్లు ఆడటం లేదని ఆడబిడ్డల పండుగను రాజకీయం చేయొద్దని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు చేస్తుందని పేర్కొన్నారు. సహజసిద్ధమైన వాసనలు వెదజల్లని ప్రకృతిని కాపాడే పుష్పాలతో బతుకమ్మ ఆడబిడ్డలు పండుగ జరుపుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. రైతులు రుణ విముక్తి కోసమే రుణమాఫీ అని రెండు లక్షలలోపు ఎన్నికల మెనిఫెస్టో ప్రకారమే మాఫీ చేశామని రెండులక్షలపైన ఉన్న అప్పులను రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కొత్తకొండ దేవస్థానం సందర్శించి కీర్తిశేషులు పొన్నం సత్యం గౌరవార్థం నిర్మించిన కళ్యాణ మండపంలో పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మీసం మహేష్, ఎదులాపురం తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, గజ్జల సురేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పనిచేయాలి

**ఖమ్మం రూరల్,అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన మార్కెటింగ్ కమిటీ పని చేయాలని, రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మలనాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గురువారం మంత్రులు ఖమ్మంరూరల్ మండలం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రుల సమక్షంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడిన బి.హరినా ధబాబు, ఉపాధ్యక్షులుగా నియమి తులైన వి.నరేందర్‌రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యు లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి పదవులు అందిస్తున్నామన్నారు. మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.గతంలో తనకు పాలేరు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న త్రాగునీరు,సాగు నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించామని తిరుమలాయపాలెం మండలంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించడంతో ఎకరానికి కోట్ల రూపాయల విలువ కలిగిందన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్‌డ్యాంలు, బ్రిడ్జిలు కట్టామన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగునీరు అందించావ న్నారు. కాల్వ క్రింద లేని మండలాలు పామాయిల్ సాగు చేయాలని, రైతులు మరింత లాభంపొందుతారని మంత్రి తెలిపారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి నలువైపులా జాతీయ రహదారి వచ్చాయని, అన్ని గ్రామాలకు రోడ్లు వచ్చాయని అన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ క్రింద వచ్చిన పదవులు రైతులసంక్షేమం కోసం చిత్తశుద్ధితో వినియోగించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఉన్న వనరులను సమర్ధవ ంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరు గైన సేవలు అందించాలని కోరారు. మన రాష్ట్ర ంలో ఆర్ధిక ఇబ్బందులు ఉన్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ క్రింద 18వేల కోట్ల మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2లక్షలపైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖమ్మం మార్కెట్‌కు వచ్చే ఓవర్‌లోడ్‌ను మద్దుపల్లి మార్కెట్ గ్రహిస్తుందన్నారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ పెండింగ్ పనులు 3నెలల్లో పూర్తి చేసి సంక్రాంతి నాటికి మార్కెట్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకున్న బడాబాబుల నిర్మాణాలపై హైకోర్టు అనేక సార్లు అక్షింతలు వేసినప్పటికి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని అక్రమ నిర్మాణాలను తొలగి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్, ఛైర్మన్‌లు రాయల నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబటి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

*నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణం మాదన్నపేట రోడ్డులో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు వరంగంటి కవిత, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఈ పండుగ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. బతుకమ్మ సంబరాల అనంతరం బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా హాజరై వరంగంటి కవితకు జ్ఞాపికను అందజేశారు. బ్రహ్మకుమారీస్ శివ, జ్యోతి, స్నేహ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ

*నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ప్రపంచ వ్యాప్తంగా నేడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా నల్లబెల్లిలో స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బతుకమ్మను పర్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బతుకమ్మ, దసరా ఉత్సవాలను సంతోషంగా నిర్వహించుక ోవాలని ప్రజలందరికి పండుగ శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టిన వయోవృద్ధులు

*చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలో వయోవృద్ధుల ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా వయో వృద్ధులు ముందుకు వచ్చి, ఉరిలోని మేయిన్‌రోడ్డులను శుభ్రంగా ఊడ్చి చెత్తను తొలగంచారు. గ్రామ అభివృద్ధిలో తాము కూడా భాగస్వామ్యం అవుతామంటూ వారు గత కొద్ది రోజుల నుండి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. కోనాపురం వెళ్లే రహదారి అక్కల్‌చెడ క్రాస్‌రోడ్డు మూల మలుపు వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి చెట్ల కొమ్ములను పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, కవితో పాటు సంఘ సభ్యులు కంది నారాయణరెడ్డి, వరంగంటి మల్లయ్య, పత్తి సంజీవరెడ్డి, వరంగంటి కుమారస్వామి, గట్ల కృష్ణ, ములుక అయిలయ్య, సిద్ద కుమారస్వామి, తాళ్ళపల్లి కొమ్మాలు, కాసుల ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో అపశ్రుతి

*విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి*

*నెక్కొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

బతుకమ్మ పర్వదిన వేళ మండలంలోని అలంకాని పేట గ్రామంలో అపశ్రుతి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అలంకానిపేట గ్రామానికి చెందిన చీకటి యాకయన అనే వ్యక్తి విద్యుత్ షాకు గురికాగా అపస్మారక స్థితిలోకి వెళ్లగా ఆసుపత్రికి తరళిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతిచెందాడు. మృతునికి ఇద్దరు కుమార్తెలు భార్య ఉన్నారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతుని కుమార్తెలు, భార్య కన్నీటి పర్యంతమై బోరున విలపించారు.

## ప్రమాదంలో గాయపడ్డ రైతు మృతి

*చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



చెన్నారావుపేట గ్రామానికి చెందిన రైతు మండల మల్లయ్య(66) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందారు. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 8న గ్రామ సమీపంలోని బతుకమ్మ మోరి వద్ద మొక్కొజొన్న ధాన్యం ఆరబోసి తిరిగి ఇంటికి వెళుతున్నాడన్నారు. ఈ క్రమంలో జల్లి గ్రామానికి చెందిన వ్యక్తి నర్సంపేట నుండి ద్విచక్ర వాహనంతో ఇంటికి వెళ్తు ప్రమాదవశాత్తు డీ కొట్టాడన్నారు. ఈ ప్రమాదంలో రైతు మల్లయ్యకు తీవ్రగాయాలు అయ్యాయి అన్నారు. వెంటనే వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ ఆరోగ్య విషమించి మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య ఐలమ్మ కుమార్తె ఇద్దరు కుమారులున్నారు. కాగా పండుగ వేళ మల్లయ్య, చనిపోవడంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.

## బతుకమ్మ స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ

*దుగ్గొండి, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



బతుకమ్మ స్థలాలను నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. మండల కేంద్రం గిర్నిబావి, మదిరె, మందపల్లి, చాపలబండ, అడవిరంగాపురం గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు బతుకమ్మలను ఆడి నిమజ్జనం కోసం చెరువుల దగ్గరకు చిన్న పిల్లలను తీసుకెళ్ల వద్దన్నారు. మహిళలు దూరంగా ఉండి చెరువుల్లో లోతుకు వెళ్లకుండా బతుకమ్మలను నిమజ్జనం చేయాలన్నారు. ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, పోలీసులు రంజిత్‌కుమార్, నాగరాజులు పాల్గొన్నారు.

## నెక్కొండలో బతుకమ్మ సంబురాలు

*నెక్కొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మలను మహిళలు పేర్చి ఆటమైదానాల వద్ద బతుకమ్మ పాటల చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా బతుకమ్మ ఆటలు ఆడుతూ చిందులు వేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. బ పోయిరా బతుకమ్మ పోయిరావమ్మ మళ్లి ఏడు వరకు మమ్మల్ని చల్లగా చూడమ్మ అంటూ బతుకమ్మ ఆయా చెరువుల్లో నిమజ్జనం చేశారు. కాగా నెక్కొండ పంచాయతీ పరిధిలో పోలీసులు, సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మహిళలకు ఎలాంటి ఆంతరాయం లేకుండా చూశారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సేవాలాల్ మాల ధరించి సేవ భక్తులు

*నెక్కొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండలంలోని అజ్మీర మంగ్యా తండా బీపీ కోసకంచ చింతకుంటతండా జై జగదాంబ భవాణి మరియమ్మ యాడి తుల్జా యాడి కంకల్ యాడి, హింగ్లాజి యాడి మత్రాల యాడి, సాంకి యాడి, సీత్లయాడి, సాతిబవాని, సద్గురు సేవాలాల్ మహరాజ్ నినాదాలు చేస్తూ సేవాలాల్ మహరాజ్ దీక్షలో ఉంటూ సేవాలాల్ మహరాజ్ చేస్తూ సేవాలాల్ మహరాజ్ దీక్షలో ఉంటూ సేవాల్ మహరాజ్ గుడ గురువు బాబుసింగ్ మహరాజ్ చేతుల మీదుగా సేవాలాల్ మహారాజ్ గుడి అధ్యక్షుడు మూడు శ్రీనివాస్, ఇంటి వద్ద బోగ్ బండారో కార్యక్రమంలో సేవాలాల్ మాల ధరించి సేవ భక్తులు 35 మంది పాల్గొన్నారు. వారిలో బానోతు వెంకన్న, గుగులోతు చక్రు, ఇస్లావత్ రమేష్, ఆంగోతు నవీన్, మూడు మురళి, జాటోతు ధర్మ, ఆర్ మధు, భూక్య దేవేందర్, బానోతు సిద్దునాయక్, సూర్య, మూడు కార్తిక్, నాయక్‌తో పాటు మిగతా సేవలు పాల్గొన్నారు. సద్దురు సేవాలాల్ మహరాజ్ యొక్క కొత్తగా నిర్మిచబడుతున్న గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన సేవాలాల్ మహరాజ్ జయంతిన వరకు పూర్తి చేస్తామని భక్తులు హామి ఇచ్చారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య ఫ్లెక్సీల గొడవ

**-ఘర్షణ వాతావరణంలో నల్లబెల్లి మండల కేంద్రం**

**-పోలీసుల జోక్యంతో సర్దుమనిగిన అలజడి**

*నల్లబెల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పక్కనే ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చింపి పడేయడంతో ఆగ్రహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని నిరసనకు దిగారు. ఈ నేపథ్యంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి తమ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీని చించడంతో పాటు ఫ్లెక్సీని కూలగొట్టడంపై అధికార పార్టీ నాయకులే కారణమని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మా ఫ్లెక్సీని చింపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు వేరే పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు సైతం తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో ఎస్ఐ బీఆర్ఎస్ నాయకులను సమన్వయ పరిచి పంపించారు. ఇందులో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో వార్డులో పోచమ్మ ఆలయంలో పూజా

*నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో గల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం శ్రీదుర్గాదేవి అవతారంలో ఘనంగా పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సకలజనులు సౌభాగ్యంగా అష్టశ్వర్యాలతో విద్యా బుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడి పంటలతో సకల జనులు ఆనందంగా సు:ఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లి మహిళ ఉత్సవ కమిటీ వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత, ప్రవీణ్, దాసి స్వప్న, రావిళ్ల పద్మజా, ప్రభాకర్, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, బండి మాధవి, అదర్‌సండే రమాదేవి, కొలిమెర్ల రాదిక వసుల శారద, కోల పద్మ పోతులూరి విజయలక్ష్మి, బిట్ల రమ్యశ్రీ, వేముల సునిత, పామునూరి స్వరూప, రాళ్లబండి సరోజన, సూత్రపు సరిత, రావుల స్వరూప, పోశాల కవిత, డ్యాగల ప్రియాంక, దేశిని సంఘవి, మామిడాల సరోజన, జెశెట్టి నాగరాజు, ఇప్ప గణేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందారు.

## శ్రీదుర్గాదేవి అమ్మవారి మండపంవద్ద మహాఅన్నప్రసాద వితరణ

*గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సమత హైస్కూల్ ఆవరణంలో, మండల పరిధి కోట్యానాయక్ తండా గ్రామంలోని శ్రీదుర్గాభవాని మండపాల వద్ద స్థానిక భక్తుడు గెల్లా సతీష్, సొసైటి అద్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్ అభిమాన సంఘం ఆద్వర్యంలో గురువారం మహాఅన్నప్రసాదం వితరణం నిర్వహించారు. శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా మండలంలో, మండల కేంద్రంలోని శ్రీదుర్గాదేవి అమమవారి మండపాల వద్ద వేదపండితులు, అమ్మవారి దీక్షాధారణ స్వాములు అమ్మవారికి పసుపు,కుంకుమలు, సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించగా 8వ రోజైనా అశ్వీయుజ శుద్ద అష్టమి గురువారంన దేవిఅమ్మవారు భక్తులకు శ్రీదుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. అభిమాన సంఘనాయకులు భూక్య బాబులాల్, షేక్ యాకూబ్‌పాష, బాణోత్ మోతిలాల్, ఎండి షబీర్, భవాని మాలధారణ స్వాములు, భక్తులు, తదితరులున్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు గిరిజన గురుకుల విద్యార్థులు ఎంపిక

*కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

53వ సీనీయర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కాటారం గిరిజన గురుకుల బాలుర నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళశాల ప్రిన్సిపాల్ బి.లాలు గురువారం ప్రకటనలో తెలిపారు. 30వ తేదీన కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన సీనీయర్ మేన్స్ హ్యాండ్‌బాల్ సెలక్షన్స్ ట్రైల్స నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లా జట్టు తరపున కాటారం హ్యాండ్బాల్ అకాడమి గురుకులం క్రీడాకారులు టి.జితేందర్,



బి.వంశీ, బి.చందర్ ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా జట్టు కోచ్‌గావెంకటేష్ 9నుండి 11వరకు రంగారెడ్డి జిల్లాలోని తొర్రూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బసరవేణి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి నామిలకొండ ప్రభాకర్‌లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, హ్యాండ్‌బాల్ కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## టీచర్ కొలువు సాధించిన మహిళా కానిస్టేబుల్ తేజశ్రీ

*కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



కాటారం పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న 2020బ్యాచ్‌కి చెందిన గడిపెల్లి తేజశ్రీ ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో జగిత్యాల జిల్లా నుండి ఎస్జీటీగా 65వ ర్యాంకు సాధించి టీచర్ కొలువు సాధించింది. తేజశ్రీ కానిస్టేబుల్‌గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నందు విధులు నిర్వహించి 2022జనవరి 1న అప్పటి ప్రభుత్వం తీసుకు వచ్చిన 317జీఓలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటాయించబడి కాటారం నందు విధులు నిర్వహిస్తున్నారు. ఎలాగైనా తమ స్వగ్రామంలో ఉద్యోగం చేయాలని నిర్ణయించుకొని పట్టుదలతో డీఎస్సీ పరీక్షకు సిద్ధం అయి టీచర్ కొలువు సాధించింది. తేజశ్రీ తల్లిదండ్రులు గడిపల్లి లక్ష్మీ-వెంకటేశం తమ కూతురు పోలీసు కొలువు నుండి టీచర్‌గా ఎంపికవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే తోటి పోలీస్ సిబ్బంది, అధికారులు తేజశ్రీకి అభినందనలు తెలియజేశారు.

## కాళేశ్వరంలో నేడు మూలమంత్ర చండీహావనం

*కాళేశ్వరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర క్షేత్రంలో నేడు 12.30 గంటలకు మూల మంత్ర చండీహావనం జరుపనున్నట్లు కాళేశ్వర-ముక్తీశ్వరా దేవస్థానం ఈఓ మారుతి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా 1:00 గంటలకు బలిహారణం, పూర్ణాహుతి, మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం జరుపనున్నట్లు తెలిపారు. కావున భక్తులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నట్లు ప్రకటించారు.

## ఓకే ఊరిలో ఒకేసారి ఎనిమిది మందికి ఉద్యోగాలు

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో డీఎస్సీలో ఎనిమిది మందికి ఉద్యోగాలు వచ్చాయి. గొర్లవీడు గ్రామానికి చెందిన దొడ్ల అరుణ జంపెల్లి శ్రీనివాస్ కొప్పుల మౌనిక నీలిగొండ అశ్విని కోలరాజు వర్మని వేణు కేతిరి పరమేష్ నూనెటి కవితలకు డీఎస్సీలో ఉద్యోగాలు లభించాయి. గ్రామానిక చెందిన ఎనిమిది మందికి ఉద్యోగాలు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా గొర్లవీడు హైస్కూల్లో నూతనంగా ఉద్యోగాలు సాధించిన ఎనిమిది మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందల లావణ్య సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికంటి శంకర్ ఉపాధ్యాయులు మందల రవీందర్ రెడ్డి, బిల్లా రఘునాథ రెడ్డి, నంగావత్ బిక్షపతి, తిరుపతి రెడ్డి, గోపు సునీల్, గ్రామస్తులు దుబ్బాసి రమేష్, తిప్పని రమేష్, మందల రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, గాజుల రవీందర్, ఆడెపు రవి రాజగోపాల్ రెడ్డి, చిత్రాల రవితేజ, నూకల కుమారి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

**-నిన్న జరిగిన సమావేశానికి మాకు సంబంధం లేదు**

**-ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుంది**

**-ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం**

*రేగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని రేగొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం అన్నారు. గురువారం రేగొండ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, రైతులకు రేగొండ ప్రెస్‌క్లబ్ తరుపున సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. నిన్నటి రోజున కొన్ని అనివార్య కారణాలవల్ల రేగొండ ప్రెస్ క్లబ్ నుండి కొందరు వారి పదవుల నుండి తప్పుకున్నారు. తిరిగి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా అంబాల రవీందర్, సహాయ కార్యదర్శిగా బొయిని రాజు, సంయుక్త కార్యదర్శిగా మంతెన మధు, కార్యవర్గ సభ్యులుగా బోట్ల ప్రవీణ్, మర్త రాజును నియమించడం జరిగింది. అని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం తెలిపారు. ఆరు నెలల క్రితం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీ చేసి ఒక్క ఓటు వచ్చి ఓడిపోయిన వారు వారి స్వలాభం కోసం ప్రెస్ క్లబ్ రద్దు అయిందని చెప్పడం హాస్యాప్రదం అన్నారు. రేగొండ ప్రెస్ క్లబ్ యధా విధిగా కొనసాగుతుందని అన్నారు. ఏదైనా సంఘం ఏర్పాటు చేసుకున్నామంటే రెండు సంవత్సరాలు కొనసాగుతుందని అన్నారు. సంఘంలో నియమ నిబంధనలు తెలియకుండా అవగాహన రాహిత్యంలో కొంతమంది జర్నలిస్టు మిత్రులను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నం చేసున్నారు అని ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని, త్వరలోనే రేగొండ ప్రెస్ క్లబ్ భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, కోశాధికారి మహమ్మద్ రహీం పాషా, మంతెన సురేష్, గన్ రెడ్డి కర్ణాకర్, పడకంటి ప్రకాష్, పకిడే నవీన్, అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. సాయంత్రం మండల వ్యాప్తంగా వర్షం కురిసింది. దీంతో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలపై సందిగ్దంలో పడ్డారు. అనంతరం వర్షం బందు కావడంతో వేడుకలపై మహిళల్లో ఆశలు చిగురించాయి. సాయంత్రం పొద్దుపోయాక బతుకమ్మలు చేబుని డిజె చప్పుల్లతో వేడుకల స్థలాల వద్దకు భారీ సంఖ్యలో చేరుకొని ఆటపాటల్లో తెలియాడారు. ఇంటిల్లిపాది నూతన వస్త్రాలతో బయలుదేరి స్థలాల వద్ద చప్పట్లతో, కోలాట పాటలతో చిందులేశారు. మహిళలు గ్రామస్తులతో అయినాల అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా బోయిని రాజు

*రేగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండల ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా మండలంలోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన బోయిని రాజు ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్టెం కోటిలింగం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, పదవి సమాజ సమస్యల పరిష్కారం కోసం ప్రోత్సాహకరంగా ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబన ఉపాధ్యక్షుడు కమలాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు రవీందర్, కోశాధికారి రహీం పాషా, సంయు క్త కార్యదర్శి మధు, ప్రవీణ్, రాజు, మధుకర్, నవీన్ పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు

*మహాముత్తారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



హైదరాబాద్‌లో జరిగిన పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర 35వ కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో పిఆర్‌టియు మహాముత్తారం నుండి రాష్ట్ర కార్యవర్గంలో పలువురు ఉపాధ్యాయులు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికైన వారిలో జడ్పీహెచ్ఎస్ ములుగుపల్లి నుండి కామిడి సతీష్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, ఎంపియుపిఎస్ కొర్లకుంట నుండి కె.కృష్ణమోహన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, ఎంపిపిఎస్ మీనాజీపేట నుండి కె.సంతోష్ బాబు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం నుండి కడారి జయమధుకర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ఎంపియుపిఎస్ బోర్లగూడెం నుండి ఎన్.సాంభయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డిలకు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రేగురి శుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్‌లకు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భూక్య రవి నాయక్, అజ్మీర రవీందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

*కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



స్టాఫ్ సెలక్షన్ కమీషన్ సిఏపిఎఫ్ కానిస్టేబుల్(జిడి) రిక్రూట్‌మెంట్- 2025 ఆన్‌లైన్ అప్లికేషన్‌లను కాటారం సబ్ డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి గురువారం పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు ఇటీవల స్టాఫ్ సెలక్షన్ కమీషన్ ద్వారా జారీ చేయబడిన సిఏపిఎఫ్ కానిస్టేబుల్(జీడి) రిక్రూట్మెంట్(ఖాళీలు-39481) ఉద్యోగ నియామకపు నోటిఫికేషన్‌కు సంబంధించి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులకు కాటారం పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ అప్లై చేస్తున్నట్లు కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధిత నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*శాయంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది సీఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు 8లక్షల యాభైవేల ఐదు వందల విలువైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడివో ఫణిచంద్ర,



తహసీల్దార్ కే.సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని తహరాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని ఎమెమ్లయ్య గండ్ర దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. మైలారం ప్రగతి సింగారం, గట్ల కానిపర్తి గ్రామాల్లో బతుకమ్మ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి సింగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్లా చక్రపాణి, చిట్టిరెడ్డి, రాజిరెడ్డి, మారెపల్లి రవీందర్, రేణికుంట్ల సదయ్య, నిమ్మల రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి చేరిన గౌరిదేవి

*సంగెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

-తెలంగాణలోని నాటి కాకతీయుల సామ్రాజన్య పాలనలో ఎన్నో పల్లెలు సాంస్కృతిక వికాసానికి పట్టుకొమ్మల్లాగా విలసిల్లాయి. నాటి నుండి నేటికి కూడా కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రాంతంలో ప్రజల జీవన విధాన వికాసంతో పెనవేసుకొని ఉన్నప్పటికి తెలంగాణ ప్రాంత ప్రజలు జరుపుకునే ప్రతి పండుగకు ఒక ప్రత్యేక సంతరించుకుంది. ఇందులో భాగంగానే బతుకమ్మ పండుగ మహోన్నతమైనదని చెప్పవచ్చు. బతుకమ్మ పండుగ ఆవిర్భావంకు ఒక ప్రత్యేకమైనటువంటి చరిత్ర ఉన్నదనడానికి విశ్వసృష్టికర్త విరాట్ విశ్వకర్మ పరమేశ్వరులు విశ్వజనని యాత్రి మాతల ఉపాసకులైన విశ్వబ్రాహ్మణ కుటుంబం అర్పించిన ప్రాణత్యాగాల ఫలితమే బతుకమ్మ పండుగగా ఆవిర్భవించినట్లు సాక్షాత్తు లక్ష్మీమాత, సరస్వతి, మాత గౌరవీమాత త్రిశక్తియత్మకం అనగా త్రిశక్తి దేవతలు ఆవిర్భవించి ప్రత్యేకంగా ఎంగిలితడమి పూలతో ఆడుకునే పండుగ బతుకమ్మతల్లి పండుగ అని అది కాకతీయ చక్రవర్తులు ఏకశీల నగరాన్ని రాజదానిగా చేసుకొని రాజ్యపాలన కాలంలో క్రీస్తుశకం 13వ శతాబ్ధంలో జరిగిన యదార్థ సంఘటనతో కూడిన వాస్తవికత చారిత్రాత్మకత ద్వారా తెలుస్తుంది. గాయిత్రి ఉపాస దీక్షులైన ఆ విశ్వబ్రాహ్మణ కుటుంబాల్లో జరిగిన సంఘటనల నేపథ్యంలో గాయత్రి ఉపాస దీక్ష భక్తునికి గాయత్రి దేవత కళలోకి వచ్చి పాత్రకాని పాత్రలో ఎంగిలిపడని పూలను పూర్చి పువ్వులపై లక్ష్మీమాత, సరస్వతిమాత, గౌరీమాతల ఏకరూప ప్రతిమను నిలిపి నవ దినములు నవధాన్యాలతో ప్రసాదాలతో పూజలు చేయాలని అతని కళలో సంకల్పించిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. పాత్రకాని పాత్ర అంటే శిబ్బితీగతో అల్లిన పాత్ర దీనినే శిబిపాత్ర అంటారు. ఎంగిలిపడని పూలు అంటే అడవిలో పూసే తంగేడు పూలు అవి మొత్త దశలో ఉన్నప్పుడే శిబ్బిలో బతుకమ్మను పేర్చేవారు. అంటే అవి ఏ క్రిమి కీటకాలు ఎంగిలి పడవని అర్ధంగా తెలుస్తుంది. లక్ష్మీమాత, గౌరీమాత అనగా గుమ్మడి పూలు మధ్య భాగములో పసుపుతో ఏకరూపంతో కూడి యున్న నిలువుగా ఉండే ఆకృతిని త్రిశక్తి దేవతా చిహ్నాంగా భావించి అందులో దానిని ప్రతిష్టించి త్రిశక్తి దేవతగా తొమ్మిది రోజులు ఆటలు ఆడుకొని చివరికి గంగమ్మ ఒడిలోకి గౌరీదేవి రూపంలో గౌరీదేవి రూపంలో త్రిశక్తి దేవతను చేరవేసే వారని తెలుస్తోంది. ఈ నేపథ్యంతోనే నాటి నుండి నేటి వరకు అదే ఆనవాయితిగా కొనసాగుతూ



వస్తుంది. బతుకమ్మ పండుగను నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటూ వస్తున్నారు. ఈ బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఇదిలా ఉంటే నేడు చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ పండుగను వరంగల్ జిల్లాతో పాటు అన్ని మండల కేంద్రాలతో పాటు సంగెం మండల కేంద్రంతో పాటు ఆయా అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇంచార్జిల ఆధ్వర్యంలో బతుకమ్మ ఆట స్థలాల వద్ద విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఐదు గంటల వరకు ప్రారంభమై రాత్రి 9గంటల వరకు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చూపరులను ఎంతో ఆనంద పరిచారు. గౌరీదేవిని గంగమ్మలోకి చేరవేశారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకుండా చెరువులు కుంటల కింద బందోబస్తు చర్యలను ఎస్ఐ లావుడ్య నరేష్ నిర్వహించారు. ఆయా గ్రామ మాజీ సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఎంపిపి, జడ్పిటిసి తదితర నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ అవగాహన సదస్సు

*ప్రభాతవార్త- సుబేదారి:*

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం(వరల్డ్ మెంటల్ హెల్త్ డే)ను పురస్కరించుకొని వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదనం బిల్డింగ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ బి.వి.నిర్మలా గీతాంబ హాజరై మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యల పట్ల ఓపెన్ మైండ్‌సెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. పని ఒత్తిడి నిద్రలేమి, ఆహారపు విధానాలలో మార్పులు నిరంతర విచారం, మానసిక స్థితి మార్పులు వంటివాటి వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. మీ కుటుంబం మీ మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సరైన




ఆరోగ్యకరమైన జీవనశైలిని నేర్చుకోవాలని, అమలు పరుచుకోవాలని తెలిపారు. వరంగల్ జిల్లా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ రోగ నిర్ధారణ, వారి సంకేతాలు, లక్షణాల ఆధరంగా సరైన మానసిక ఆరోగ్య చికిత్సలు బాధిత వ్యక్తికి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్యంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా న్యాయమూర్తులు మనీషా, శ్రావణ్‌ఉన్నామ్, వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు యం.సాయి కుమార్, జె.ఉపేందర్‌రావు, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్‌గౌడ్, డా.గోపాల్‌రావు, డా.భరత్‌కుమార్, సైకియాట్రిస్ట్ డా.సయ్యద్‌అహ్మద్, డా.ప్రవాసిత్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




# దేశం గర్వించదగ్గ వ్యాపార దిగ్గనం రతన్ టాటాకి నివాళ్లర్పించిన శ్రీనివాస ఏజెన్సీ

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో శ్రీశ్రీనివాస ఏజెన్సీ ఆధ్వర్యంలో టాటా వాటర్ డిస్ట్రి బ్యూటర్ డ్రైవర్స్ హమాలీలు దేశం గర్వించదగ్గ వ్యాపార దిగ్గనం రతన్‌టాటా పరమవధించిన సందర్భంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీనివాస ఏజెన్సీస్ డిస్ట్రిబ్యూటర్ మాట్లాడుతూ రతన్‌టాటా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి దేశానికి వెన్నెముకగా నిలిచారన్నారు. రతన్‌టాటా తన ఆదాయంలో 65 శాతం ట్రస్టుల ద్వారా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా భారత దేశ ప్రజలకు తన వంతు సహయాన్ని అందిస్తూ వస్తున్నారు. కరోనా కష్టకాలంలో భారతదేశానికి 1500 కోట్ల ఆర్ధిక సహాయాన్ని ప్రకటించి ఒక గొప్ప మహోన్నతమైన వ్యక్తిగా నిలిచారు. రతన్ టాటా మరణము భారతదేశంలోని పెద మధ్య తరగతి వర్గాలకు తీరని లోటన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షా(భద్రత కిట్) పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో శిక్షణ పొందిన గీత కార్మికులకు కాటమయ్య రక్షా(భద్రత కిట్)లను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పంపిణి చేశారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అద్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్ అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా డీడీ శ్రీరామ్‌రెడ్డి, హనుమకొండ జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ చంద్రశేఖర్, హనుమకొండ ఎక్సైజ్ సీఐ దుర్గ భవాని, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి బయ్యగోని కుమారస్వామిగౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్యగౌడ్, తెలంగాణ గౌడ సంఘం తెలంగాణ గౌడ సంఘం నాయకులు జనగాం రమేష్గౌడ్, బుర్ర రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

*శాయంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

శాయంపేట మండలం పోలీస్ పరిధలోని గ్రామాల ప్రజలందరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో దసరా ఉత్సవాన్ని జరుపుకోవాలని పరకాల రూరల్ సీఐ జి.రంజిత్‌రావు అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో సిఐ మాట్లాడుతూ యువత మధ్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. యువత మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో నిర్వాహకులు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. దసరా ఉత్సవాన్ని జరిపే చోట ఎవరు దాడులకు పాల్పడకూడదని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ గ్రామాల నుండి పండుగలకు వచ్చిన ప్రజలందరు అనుమానితులైన గుర్తుతెలియని వ్యక్తులు ఉంట మా స్థానిక పోలీస్టేషన్‌కు 100 సమాచారం ఇవ్వగలరని కోరారు. అనంతరం మండల ప్రజలకు దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పసరలో రావణాసుర వధకు భారీ ఏర్పాట్లు

-29 ఏళ్లుగా కొనసాగుతున్న ఉత్సవం

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** దసరా పండుగరోజు అనవాయితీగా జరుపుకుంటున్న రావణాసుర వధకు శనివారం పసరలో నిర్వహిస్తున్న రావణాసుర వధ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు రామాలయ ఉత్సవ హడక్ మిటీ చైర్మన్, పసర మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ బూర సురేందర్‌గౌడ్, కో-కన్వీనర్ పులిగుజ్జు వెంకన్న, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 30 అడుగుల రావణాసుర బొమ్మను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ సురేందర్ గౌడ్, వెంకన్నలు మాట్లాడుతూ గత 29 ఏళ్లుగా దసరా సందర్భం గా రావణాసుర వధ నిర్వహిస్తున్నామని ఆటపాటలతో, జానపద గీతాలు పాడుతూ డాన్స్‌లతో వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తామన్నారు. పసర గ్రామం నలభై గ్రామాలకు మధ్యలో ఉంటుందని, రావణాసుర వధ కార్య క్రమాన్ని చూడటానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఐదు వేల మంది భక్తులు వస్తారని అన్నారు. రావణాసుర వధ కార్యక్రమాన్ని 1996లో సాధారణ బొమ్మను తయారు చేసి ఈ ఉత్సవాన్ని ప్రారంభించిన రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 29 సంవత్సరాలుగా రావణాసుర వధ కార్యక్రమాన్ని దసరా సందర్భంగా నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా మధ్యాహ్నం మూడు గంటలకు పసర రామాలయ గుడి ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు



రామాలయ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గుడి నుంచి పసర పాతూరు బొడ్రాయి వద్దకు చేరుకొని పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని బొడ్రాయి నుంచి జన సందడితో కాలి నడకతో పసర చౌరస్తా మీది నుండి సాయంత్రం ఐదు గంటల సమయం వరకు, శమీ వృక్షం వద్దకు చేరుకొని (జమ్మిచెట్టు) వివిధ పూజలు చేసి సాయంత్రం 6 గంటలకు రావణాసుర వధ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పసర సిఐ రవీందర్, ఎస్ఐ అచ్చు కమలాకర్‌లు హాజరై ప్రారంభిస్తారని కో - కన్వీనర్ బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు దిడ్డి మోహన్‌రావు, డాక్టర్ కుమార్, దీపాక కృష్ణ, యనమద్దినేని శ్రీనివాస్, జాడి వెంకట్, ఏకుల ధనుంజయ, బూర వేణుగౌడ్, మడిపల్లి శ్యాంబాబు, గందు రాంబాబు, బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూర గొండయ్య గుట్టలో రాతి గుహలు ఎంత అద్భుతమో

పర్యాటక కేంద్రాలపై పాలకుల నిర్లక్ష్యం

అధికారులకు పట్టింపులేని తనం

దేశ విదేశాల పర్యాటకులు వస్తే సౌకర్యాలు లేక అవస్థలు

అటవీశాఖ అధికారులే అందుబాటులో ఉండటం లేదు

దామరవాయి గుట్టకు వెళ్లేందుకు సైకిళ్లు ఉన్నట్లా లేనట్లా

రోడ్డు నిర్మాణం చేసి గుట్ట అభివృద్ధి చేయాలని పర్యాటకుల వినతి

ఈ అడవుల్లో రాతి గుహలు వందల సంఖ్యలో, అబ్బుర పరిచేవి ఎన్నెన్నో





**తడ్వాయి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సూరగొండయ్య గుట్టలో కనిపించే రాతి గుహలు ఎంత అద్భుతంగా ఉన్నాయో చూస్తేనే తెలుస్తుంది. పర్యాటకులను అబ్బుర పరిచే విధంగా ఉంటాయి, ఈ రాతి గుహల్లో ఆది మానవులు నివశించినట్లుగా గుహల ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. దేశ విదేశాలకు చెందిన పర్యాటకులు గుట్టలను సందర్శించగా పలు రకాల ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలకేంద్రంలో గల అటవీశాఖ వన కుటీరాలున్నాయి. పర్యాటకులు ఈ కుటీరాలను సందర్శిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లు ఉన్నాయి. ఇక్కడి నుండి కాటాపురం మీదుగా దామర వాయికి వాహనాల్లో వెళ్లవచ్చును. అటవీశాఖ అధికారులు సైకిళ్లను సమకూరుస్తున్నారు. వాటిపై పర్యాటకులు గుట్టను సందర్శిస్తున్నారు. దామర వాయికి చెందిన కొందరు యువకులు లేక గతంలో గైడ్‌గా పని చేసిన మోరె భిక్షపతి , మరొక యువకుడు అశోక్ రెడ్డి పర్యాటకులను తీసుకొని సూరగొండయ్య గుట్టను చూపించేవారు. ఈ గుట్టల్లో వందల కొలది రాతి గుహలు చెట్ల పొదల్లో కనిపిస్తుంటాయి. ఆది మానవులు నివశించినట్లు ఆనవాళ్లుంటాయి. ఇందులో రాతితో చేసిన వస్తువులు శంకు,చక్రం, కొడవళ్లు, గొడ్డళ్లు,చెంబులు, నీటి గోలేలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఆదిమ కాలంలో అప్పటి అడవులో నివశించిన మానవులు దేవుళ్లను పూజించినట్లు ఏసు సిల్వలు, పలు రకాలైన దేవుళ్ల విగ్రహాలు గుట్టపై ఉన్నాయి. వీటిని చూసి పొరుగు దేశాల ప్రొఫెసర్లు, పరిశోధకులు గైడ్‌లతో మాట్లాడుతూ ఇంత అబ్బుర పరిచే రాతి గుహలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎక్కడా చూడలేదన్నారు. అంతే కాకుండా



పర్యాటకులు సందర్శించేందుకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనాయి. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సంగంలోనే వదిలేసి వెళ్లిపోయారు. ఐటిడిఏ అధికారులు కానీ, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కానీ దృష్టి పెట్టినట్లయితే రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది. అంతే కాకుండా గుట్ట ప్రాంతం పర్యాటకులు తిరిగేందుకు దారి సౌకర్యం కూడా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రాతి గుహలను చూస్తే అడవిలో నివశించిన ఆది మానవులు అప్పుడప్పుడే నాగరికతను నేర్చుకున్నట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి.

# ములుగు జిల్లాలో ఘనంగా బ్రతుకమ్మ వేడుకలు

లక్ష్మీదేవిపేటలో ఏర్పాట్లు బేష్

తుమ్మలకుంటలో బ్రతుకమ్మ వేడుకలు

**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** బ్రతుకమ్మ పండుగ ములుగు జిల్లాలో మహిళలు అత్యంత వైభవోపేతంగా, సంతోషాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని తోపుకుంట కట్టమీద ఏర్పాటు చేసిన బ్రతుకమ్మ వేదిక పై మహిళలు కొత్త కొత్త చీరలు కట్టుకొని తీరొక్కపూలతో పేర్చిన బ్రతుకమ్మలను ఒక చోట పెట్టి పాటలు పాడుతూ బ్రతుకమ్మను కొలిచారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట, వెంకటాపూర్ మండల కేంద్రంలో బ్రతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. లక్ష్మీదేవిపేట గ్రామంలో ఈ సారి తుమ్మల కుంట లో గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్ జిముడ రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు ముమ్మరంగా చేశారు. అయితే బ్రతుకమ్మ వేడుకలు, సద్దుల బ్రతుకమ్మ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బానోత్ భాస్కర్, మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గాజుబోయిన రమేష్, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు కారుపోతుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ అల్లం కుమార్, కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సతేంద్రం, గ్రామానికి చెందిన రాజేశ్వర్ రావుపల్లె, పూసబేర్ల పల్లె గ్రామాలకు చెందిన మహిళలు సంతోషాల నడుమ సద్దుల బ్రతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.








## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ

-సహకరించిన వెంకటాపురం పోలీస్ శాఖ



**ములుగు జిల్లా క్రైం, ప్రభాతవార్త (వెంకటాపురం):** వెంకటాపురంలోని మహాలక్ష్మి వీధికి చెందిన మడకం శ్రీను (60) తన రెండు కాళ్ళు వైద్యులు కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యం కారణంగా వచ్చిన రుగ్మతల వల్ల తీసివేయడం జరిగింది. చేయూత ఫౌండేషన్ ద్వారా విషయం తెలుసుకున్న వెంకటాపురం ఏ.ఎస్.ఐ అక్బర్ బాషా వెంటనే స్పందించి మడకం శ్రీనుకి చేయూత ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ తెప్పించి, వెంకటాపురం పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బండారి కుమార్, ఎస్ఐ కె. తిరుపతిరావుల చేతుల మీదుగా వీల్‌చైర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ కె. ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు బిడెం సాయి ప్రకాష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో ముగిసిన దసరా కబడ్డీ క్రీడలు

యువత క్రమశిక్షణతో ఎదగాలి

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

నిర్వాహకులను అభినందించిన మల్లాడి

టీపీసీసీ సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** యువత క్రమశిక్షణతో ఎదగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కబడ్డీ క్రీడల ముగింపు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు జోన్ కబడ్డీ అసోసియేషన్ జనార్ధన్ లు హాజరైన కార్యక్రమంలో మల్లాడి రాంరెడ్డి మాట్లాడుతూ యువకులు క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి విద్యకు, క్రీడలకు ఎంతో ప్రోత్సాహం చేస్తుందని ఆయన అన్నారు. కాగా ఈ టోర్నమెంట్ సీనియర్స్ విభాగంలో జీవంత్ రావు పల్లె ప్రథమ బహుమతి పొందగా, జూనియర్స్ విభాగంలో పట్వారిపల్లె ప్రథమ బహుమతి గెలుపొందగా, ప్రైజ్ మనీతో పాటు, షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ తిరుపతి, మూడ్ వీరేష్, బానోతు భాస్కర్, కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్వర్ అహ్మద్, పెండ్యాల సతేంద్రం, నాయకులు అల్లం ఓదెలు, స్కూల్ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ కారుపోతుల యాదగిరి, గౌడ సంఘం చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు గట్టు శంకర్, మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, నిర్వహక కమిటీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

-తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చిన మహిళలు
-మహిళలతో కిక్కిరిసిన పసర నాగారం బతుకమ్మ గడ్డ, గుండ్ల వాగు, దయ్యాలవాగు జంపన్న వాగు
-ఆకట్టుకున్న యువతుల కోలాటాలు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** పసరలో సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పసర గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన జంపన్న వాగు, గుండ్ల వాగు సమీపంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయనికి అద్దం పట్టే రీతిలో సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమావాస్య రెండవ తేదీన బుధవారం ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు పసర నాగారం 7,8,9 వార్డులో, ఎస్సీ కాలనీ, రాంపూర్ 10,11 వార్డుల్లో, అభ్యుదయ కాలనీ, వాడవాడలా దసరా ఉత్సవ కమిటీలు, ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన కూడలిలలో మహిళలు ఆనంద ఉత్సవాల మధ్య ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకొని గురువారం నాడు తొమ్మిదవ రోజు మహిళలు ఉదయాన్నే గునుగు, తంగేడు, బంతి, చామంతి, టేకు పువ్వు ఇలా తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చి మహిళలు, యువతులు కోలాటాలు, సాంప్రదాయబద్ధమైన బతుకమ్మ పాటలతో చిందులు వేస్తూ జరుపుకున్నారు. బతుకమ్మ రూపంలో ఎత్తుకొని ఊరి పొలిమేరలో ఉన్న బతుకమ్మ గడ్డ, జంపన్న వాగు, దయ్యాల వాగు, గుండ్ల వాగుల సమీపంలో గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన బతుకమ్మ ప్రాంగణంలో మహిళలు కోలాటం వేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాహాలంగా గడిపి రావమ్మ బతుకమ్మ అంటూ బతుకమ్మని ఎనిమిది గంటల సమయంలో వాగులలో నిమజ్జనం చేశారు. స్థానిక ఎస్ఐ అచ్చు కమలాకర్ మాట్లాడుతూ మండల ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సురక్షితంగా, సంతోషంగా బతుకమ్మ వేడుకలు ప్రశాతంతంగా జరిగాయని తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకల



సందర్భంగా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా ఎస్ఐ అచ్చు కమలాకర్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

### వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు : మండలంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

గోవిందరావుపేట మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు గురువారం మిన్నంటాయి. మహిలలు తంగేడు, గునుగు, బంతి, వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారు చేశారు. గోవిందరావుపేట, చల్వాయి, మద్చాపూర్, బుస్సాపూర్ గ్రామాలలో చల్వాయి గౌరారం చెరువు, కర్లపల్లి, గుండ్లవాగులో, లక్ష్మిపురం చెరువు కట్ట ప్రక్కన, దయ్యాల వాగు బతుకమ్మ ప్రాంగణంలో బతుకమ్మలను పెట్టి ఆడబిడ్డల పాటలతో ఉయ్యాల పాటలతో బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఆడిన అనంతరం పక్కన ఉన్న చల్వాయి గౌరారం, దయ్యాలవాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేసి ఒకరినొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని బతుకమ్మ ప్రాంగణంలో దయ్యాలవాగు వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో లైట్లను ఏర్పాటు చేశారు.




## మంగపేట మండలంలో సద్దుల బతుకమ్మ

ఆటా పాటలతో బతుకమ్మ సంబరాలు
ఏర్పాట్లు చేసిన గ్రామ అధికారులు



**మంగపేట అక్టోబర్10, ప్రభాతవార్త** మంగపేట మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అంబరాన్ని అంటాయి. గత 2రోజులుగా గ్రామాల్లో ఉన్న పూలను, అడవులకు వెళ్ళి పూలను సేకరించి అన్ని రకాల, రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వాటికి పూజ చేసి వాటిని నెత్తిన ఎత్తుకుని గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఆటా పాటలతో బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. దసరా పండుగ అంటేనే తెలంగాణాలో ఒక ప్రత్యేకత ఉంటుంది. సద్దుల బతుకమ్మ రోజు సాంప్రదాయ బద్దంగా బతుకమ్మలను గ్రామాల్లోని మహిళలు అందరూ తీసుకువెళ్ళి ఒక్క చోట వాటిని ఉంచి ఆటా పాటలతో నృత్యాలు చేస్తారు. మంగపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ అధికారులు విధ్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా ఆప్రదేశాన్ని చదును చేసి శుభ్రం చేసి అక్కడకు వచ్చే మహిళలకు ఇబ్బందులు కలగకుండా చూశారు. దీనితో బతుకమ్మ సంబరాలు ముగిసినట్లైంది.



## ఆటపాటలతో ఊరు .. వాడ పులకరింపు

తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ
బతుకమ్మ పాటలతో అంబరాన్నంటిన సంబరాలు



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆట, పాటలతో ఊరు ... వాడ పులకరించింది. తెలంగాణ వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ. పూజలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తీరొక్క పూలతో మహిళలు బతుకమ్మను అత్యంత వైభవంగా నిర్వహించు కునే గొప్ప పండుగ. బతుకమ్మ సంబరాలు ఆట పాటలో అంబరాన్నంటాయి. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక శివాలం, శ్రీ



వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణ:, రామాలయం, బొడ్రాయి, బస్టాండ్ సెంటర్, వై జంక్షన్, మరియు ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మ ఆటపాటలతో మహిళలు, చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మలను సర్వాంగ సుందరంగా పోటీలు పడుతూ పూజలను పేర్చి ఆకరన్షణగా నిలిచారు. ఎంగిలి పూల బతుకమ్మలతో ప్రారంబమైన బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజుల పాజు రోజుకో రూపంలో బతుకమ్మను ఆలంకరించి ఆట పాటలతో పూలను అమ్మవారి స్వరూపంగా భావిస్తూ గౌరి దేవని అత్యత భక్తి శ్రద్దలతో పూజిత్తారు. సద్దుల బతుకమ్మకల సందర్భంగా మహిళలు, చిన్నారులు ఆట, పాటలు, నృత్యాలు మరియు కోలాటాల నడుమ బతుకమ్మ పాటలతో మహిళలు, చిన్నారులు సందడి చేశారు. అనంతరం మహిళలు స్థానిక జంపన్న వాగులో గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పోయిరా బతుకమ్మ పోయిరావాంటూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్త్ నిర్వహించారు.

## కమలాపురంలో బతుకమ్మ విగ్రహా ఆవిష్కరణ

*మంగపేట అక్టోబర్10, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని కమలాపురంలో బతుకమ్మ ఉత్సవాల్లో బాగంగా గోదావరి ఇంటెక్వెల్ వద్ద ప్రత్యేకంగా తయారు చేయించిన బతుకమ్మ విగ్రహాన్ని గురువారం గ్రామ ప్రత్యేకాధికారి రసపుత్ర సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్‌లు గ్రామ పెద్దలు, నాయకులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కమలాపురంలోని గోదావరి ఇంటెక్వెల్ వద్ద ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని సుమారు 2లక్షలతో ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. గురువారం విగ్రహ ఆవిష్కరణకు మంత్రి, జిల్లా కలెక్టర్, సంబందిత అధికారులు రావాల్సి ఉండగా వారు రాలేదు దీనితో మండల ప్రత్యేకాధికారి, గ్రామ కార్యదర్శి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతా పున్నారావు, గుమ్మడి సోమయ్య, ఐరెడ్డి సాంబిరెడ్డి, పెద్ది నర్సింహారావు, తూడి భగవాన్‌రెడ్డి, వేమా రవి, సిద్దాబత్తుల జగదీష్, నిమ్మల రాంబాబు, బేవర సత్యనారాయణ, లింగంపల్లి శ్రీనివాస్, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపురంలో త్రాగునీటి సమస్యపై పట్టింపేది...?

వాటర్ ట్యాంక్ లీకజీతో నీరంతా వృధా
త్రాగునీరు లేక గొంతెండుతున్న గ్రామస్తులు
సమస్యలు తెలియజేద్దామంటే గ్రామాలకు రాని అధికారులు



**తాడ్వాయి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మండంలోని భూపతిపురంలో త్రాగునీటి సమస్య నెలకొనగా, అధికారుల పట్టింపేలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. చాలా రోజుల క్రితం గ్రామంలో మిషన్ భగరీథ ద్వారా వాటర్ ట్యాంకు నిర్మించారు. వాటర్ ట్యాంకు కింది భాగం పగిలిపోయి నీరంతా వృధాగా కరిగి పోతుంది. ట్యాంకులో చుక్క నీరు లేక పోవడంతో గిరిజనులు, గొత్తె కోయలు దాహంతో అలమటిస్తున్నారు. సమస్యలు తెలియ జేద్దాం అంటే గ్రామాలకు అధికారులు రావడం లేదని తెలుపుతున్నారు. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి సమస్యను పట్టించుకొని వాటర్ ట్యాంకులో నీరు లీకేజీ కాకుండా మరమ్మతులు చే యించాలని కోరుతున్నారు. లేని యెడల జిల్లా కలెక్టర్‌కు అధికారుల న్విహణపై ఫిర్యాదు చేస్తామని అంటున్నారు.

## వర్షాన్ని లెక్క చేయకుండా బతుకమ్మలు ఆడిన మహిళలు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా నాలుగు గంటలకు మొదలైన వర్షం ఏడు గంటలు అయినా వర్షం పడుతున్న క్రమంలో వర్షాన్ని లెక్క చేయకుండా మహిళా మణులు గ్రామాలలో బతుకమ్మలను పట్టుకొని ఆడుతూ డిజె సప్పులతో దరువేసి ఆటపాటలతో ఆడుకున్నారు. మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వర్షాన్ని లెక్కచేయకుండా మహిళా మణులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటపాటలతో ఆడుకున్నారు. బతుకమ్మలను తిలకించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, బీజేపీ నాయకులు హాజరై తిలకించారు. మహిళా మణులు పెద్ద సంఖ్యలో హాజరై డిజె సప్పులతో బతుకమ్మ పాటలతో ఆడుకున్నారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

## - అతివల సందడి... పులకించిన ఊరు వాడ
## - చిరు జల్లుల్లో బతుకమ్మ వేడుకలు











ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి... అతివల సందడితో ఊరువాడ పులకించింది... తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను తొమ్మిదిరోజులపాటు కన్నులపండువగా నిర్వహించుకోగా చివరిరోజైన గురువారం జనగామ జిల్లాలో సద్దుల బతుకమ్మ సంబురాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో పల్లెలన్నీ పూలవనాన్ని తలపించాయి. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలను ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పుడమితల్లి పులకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిదిరోజుల బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆడపడుచుల కోలాటాలు, పాటలతో ఘనంగా గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా పట్టణంలోని మహిళలు, యువతులు బతుకమ్మను పేర్చి బతుకమ్మకుంట, దేవాలయాలు, బాణాపురం ఏరియా, శ్రీవిల్లాస్‌కాలనీ, జ్యోతినగర్, వెంకన్నకుంట, కురుమవాడ, గిర్నిగడ్డ, గణేష్‌వీధి, రెడ్డివాడ, శివాలయం వీధి, సాయినగర్, జయశంకర్‌నగర్, బాలాజీనగర్ శ్రీనగర్ తదితర ప్రాంతాలలోని ప్రధాన కూడళ్ల వద్దకు తీసుకవెళ్లి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కసి పువ్వేసి చందమామ అంటూ చుట్టు తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలతో చిన్నాపెద్దా తేడా లేకుండా ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. పుడమితల్లిపులకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిదిరోజుల బతుకమ్మ మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మమొదలై రెండవరోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవరజు నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవరోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు గురువారం సద్దుల బతుకమ్మను మహిళలు, యువతులు, చిన్నారులు సంతోషంగా ఆడిపాడారు. ఒక్కేసి పువ్వేసి చందమామా అంటూ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలతో చిన్నాపెద్దా తేడాలేకుండా బతుకమ్మ ఆటలాడుతూ పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా.. అంటూ బతుకమ్మలను ఊరేగింపుగా చెరువులు లేదా కుంటల వద్దకు చేరుకుని వెళ్లి బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అమ్మవారిని కొలుచుకొని నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలను ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జిల్లాయంత్రాంగం, రెవెన్యూ అధికారులు పల్లెలు, గ్రామసర్పంచ్‌లు, గ్రామపంచాయతీ సిబ్బంది సద్దుల బతుకమ్మ జరిగే ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు ఏసీపీ పార్థసారథి ఆధ్వర్యంలో సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐలు బందోబస్తు నిర్వహించారు.

- బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు..:

జనగామ బతుకమ్మకుంటలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమతోపాటు హాజరై స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డితోపాటు పలు వార్డుల కౌన్సిలర్లు, బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ, జనగామలోని పలువార్డులలోనిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

- చిరుజల్లుల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు..:

జనగామ జిల్లాలోని జనగామ, రఘునాథపల్లి, బచ్చన్నపేట, దేవరుప్పులతోపాటు పలుమండలాలు, గ్రామాల్లో సాయంత్రం వేల నుంచి పడుతున్న అకాల వర్షంతో మహిళలు కొంత నైరాశ్యం చెందారు. కొన్నిచోట్ల వర్షంపడిపోగా మరొకొన్నిచోట్ల సాయంత్రం 6.30తరువాత చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా ఆయా ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలకు మహిళలు హాజరై సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## ఆదర్శనగర్‌లో సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన దుర్గా మాత

హసన్ పర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డిఇజన్ హసన్ పర్తి ఆదర్శనగర్‌లో నిర్వహిస్తున్న శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గామాత సరస్వతి దేవిగా అలంకరింపబడి భక్తులకు దర్శనమిచ్చింది. మండల కేంద్రంలో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న శరన్న నవరాత్రి ఉత్సవాల్లో ఆదర్శనగర్‌కు చెందిన శ్రీ విఘ్నేశ్వర కమిటీ సభ్యులు ఐక్యంగా కాలనీవాసుల సహాయ సహకారాలతో అను దినం అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.. అదే క్రమంలో గురువారం సైతం అమ్మవారిని సరస్వతీమాతగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం వద్ద నిర్వహించిన మహా అన్న ప్రసాద కారనక్రమాన్ని ముఖ్యఅతిధిగా బీఆర్ఎస్ పార్టీ డివిజణ్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. తొమ్మిది రోజులపాటు ప్రజల పూజలు అందుకుంటున్న దుర్గామాత డివిజన్ ప్రజల కోరికలను తీర్చడంతో పాటు వారి ఎదుగుదలకు తోడ్పడాలని అమ్మవారిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ కాలనీవాసులతో పాటు శ్రీ విఘ్నేశ్వర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గండ్రకు
## విశ్వబ్రాహ్మణ సంఘం వినతి

శాయంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త

శాయంపేట విశ్వబ్రాహ్మణ సంఘం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణకు అందజేశారు. మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం ప్రతిష్టాపన కొరకు గుడి నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయించాలని, అదేవిధంగా విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విశ్వబ్ర్రామ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇల్లులేని విశ్వబ్రాహ్మణులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సలేంద్ర రవీంద్రచారి, ప్రధాన కార్యదర్శి వినుకొండ సురేంద్రచారి, జిల్లా ఉపాధ్యక్షులు వినుకొండ శంకరాచారి, మండల ఉపాధ్యక్షులు వినుకొండ రాంగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పు నూతుల ప్రసాద్, బుల్లోజు ఓంకార్, అబ్బోజు లింగమూర్తి, సత్యం, చంద్రమూర్తి, రవిచారి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పోయిరావమ్మ.. గౌరమ్మ..

## -గంగమ్మ చెంతకు చేరిన గౌరమ్మ
## -ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక
## -వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

*మహబూబాబాద్,అక్టోబర్10,ప్రభాతవార్త:*
గత తొమ్మిదిరోజులుగా బతుకమ్మ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా చిన్నపెద్దా తేడా లేకుండా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను మహబూబాబాద్ లోని స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలిసి మాట్లాడుతూ ముందుగా జిల్లా మహిళలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని ఘనంగా నిర్వహిoచుకోవాలని వారు ఆకాంక్షిoచారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు లేనిన్ వత్సవ్ టోప్పో, డేవిడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, డిఈ ఉపేందర్, ఆయాశాఖల అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## ఎల్‌ఆర్‌ఎస్ పురోగతి, ఇందిరా మహిళా శక్తి లక్ష్యాన్ని పూర్తి చేయాలి

### రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్
### సిడిఎంఏతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ
### రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్‌లు, అధికారులతో సమీక్ష

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*
ఇందిరా మహిళా శక్తి ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి డిఎంఏ (డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) విపి.గౌతమ్‌తఓ కలిసి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పురోగతి, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా క్యాంటీన్ల ఏర్పాటుపై రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కమిషనర్ క్యాంపు కార్యాలయం నుంచి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అధికారలు వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ బల్దియా పరిధిలో గల ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్‌ల పురోగతిపై వివరణ ఇస్తూ నగర పరిధిలో 215 స్వయం సహాయక గ్రూపు యూనిట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 42 యూనిట్లను ఏర్పాట్లు చేయడం జరిగిందని, వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం 1318 లక్ష్యం కాగా 409 గ్రూపులు ఏర్పాటు చేశామని, నవంబర్ చివరి వరకు పూర్తి చేయనున్నట్టు తెలిపారు. బల్దియా వ్యాప్తంగా సుమారు 80వేల పైచిలుకు దరఖాస్తులు ఎల్‌ఆర్‌ఎస్ కోసం రావడం జరిగిందని, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సహకారంతో నిర్ధేశిత లక్ష్యాన్ని చేరుకోనున్నట్టు కమిషనర్ ఆశాభావం వ్యక్తం చశారు. ఈ వీసి కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టిపిఆర్‌ఓ కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిపిఎస్‌లు శ్రీకాంత్, ఎర్షాద్, టిఎంసి రమేష్ పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన నూతన ఇన్స్‌పెక్టర్లు షకూర్, ఎ.మహేందర్

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*
వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ఇటీవల పోలీసు ఇన్స్‌పెక్టర్ల బదిలీలు జరిగాయి. దీనిలో భాగంగా ఇంతేజార్గంజ్ పోలీస స్టేషన్‌కు నూతన ఇన్స్‌పెక్టర్‌గా ఎం.ఎ.షకూర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్టేషన్ ఎస్ఐ వెంకన్న, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. గీసుకొండ ఇన్స్ పెక్టర్‌గా ఎ.వ ంహేందర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.






## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

### వేడుకల్లో పాల్గొన్న నన్నపునేని వాణి

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*
ప్రకృతినే పూజించే పండుగ ఆడబిడ్డలంతా ఆనందోత్సవాలతో జరుపుకునే పండుగ బతుకమ్మ. గడిచిన ఎనిమిది రోజులుగా తీరొక్క పూలతో ఎంతో సంబరంగా ఆడిపాడి జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో



భాగంగా గురువారం చివరి రోజు సద్దుల బతుకమ్మను నగరంలో ఘనంగా నిర్వహించారు. తంగేడి పువ్వు, గుమ్మడి పువ్వు, బంతి ఇలా తీరొక్క



పూలతో పేర్చి పూజించి ప్రకృతిని ఆరాధించే సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఇంటిల్లిపాది ఏకమై ఊరువాడ, ఒక్కచోట చేరిన ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకునే పండుగ బతుకమ్మ, ఈ పండుగను నగరంలోని పోచమ్మగుడి, భద్రకాళి చెరువు, దేశాయిపేట చిన్నవడ్డేపల్లి చెరువు, ఉర్సు చెరువుల వద్ద ఆడబిడ్డలు అందరూ ఒక్కచోట చేరి కలిసి బతుకమ్మ పాటలు పాడుకుంటూ కోలాటం నృత్యాలు చేస్తూ సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీమణి వాణి నివాసంలో బతుకమ్మను పేర్చి సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆడిపాడి సందడి చేశారు.

## దుర్గమాతను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

### -అమ్మవారి ఆలయంలో శాలువాతో సన్మానించిన పార్టీ శ్రేణులు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*
మండల కేంద్రంలో ఉన్న దుర్గ మాతను మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని అమ్మవారిని వెడుకున్నట్లు రాష్ట్ర రోడుడన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్త అయినా కోరే పున్నం చందర్‌కు సంబంధించిన హోటల్ మన ఊరి వంటకం హోటల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పొన్నం అనూప్, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనా రెడ్డి, సంతాజి, పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలిరాజేశ్వర్ రావు, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు గుడెల్లి నవీన్ కుమార్, పాక రమేష్, శీలం అనిల్, బత్తిని రవీందర్ గౌడ్, సాహుతో పాటు కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంత్రికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పేషెంట్లకుసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రంలోని కమ్యునిటీ ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఓపీ రిజిష్టర్‌నుపరిశీలిస్తూ ఓపీ పెంచాలన్నారు. వార్డును సందర్శించి అక్కడ వైద్యం పొందుతున్న పేషెంట్లతో మాట్లాడారు. వైద్యం అందుతున్నదా లేదా అని, భోజనం, టిఫ్ సరైన సమయానికి అందిస్తున్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పరిశుభ్రతపట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. నిరంతరం ఇదేవిధంగా ఉంచాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో డీఎస్ వెంకన్న, డాక్టర్‌లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సద్దులబతుకమ్మ

*తరిగొప్పుల, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం వైభవంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని కూడళ్లలో గౌరీ బతుకమ్మలను ఉంచి మహిళలు ఆడిపాడారు. అనంతరం గ్రామాల్లోని పొలిమేరల్లో ఉన్న చెరువులలో బతుకమ్మ నిమజ్జనం చేసి మళ్లీ వచ్చే ఏటికి సల్లంగా చూడు బతుకమ్మ అంటూ ఇంటికి వెనుదిరిగారు. ఎస్ఐ అయ్యాల శ్వేత ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు.

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ

*పాలకుర్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో గ్రామ ప్రత్యేక అధికారి స్రవంతి సమక్షంలో గ్రామ ఆడపడుచులు తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక నృత్యాలతో ఆటపాటల మధ్య సద్దుల బతుకమ్మ అంబరాన్ని అంటాయి. తొమ్మిదిరోజుల పాటురోజుకో రూపంలో ప్రకృతిని ఆరాధిస్తూ తీరొక్క పూలతో బతుకమ్మను పోటీపడి పేర్చుకొని వచ్చి కోలాటాలతోమురిపించే పండుగ బతుకమ్మ పండుగ అనంతరం గౌరమ్మను పూజలు చేసి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామ పంచాయతీ సిబ్బంది బందోబస్తు చేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్రవంతి,కార్యదర్శి వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగయ్యగౌడ్, కార్యదర్శి వెంకన్న, మండలకాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బైరు భార్గవ్, మేడారపు సుధాకర్, మారం శ్రీను, పెనుగొండ రమేష్, ఆకుల నాగరాజు, ఎండి.యాకుబ్, కామారపు సునీల్, నవీన్‌శర్మ, గదేపాక ఎల్లయ్య, మహిళలు ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, పంచాయతీ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గాదేవి అలంకరణలో పార్వతీ అమ్మవారు

*పాలకుర్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు శ్రీదుర్గాదేవి అలంకరణలో చండికామాత భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన చండీహోమం నిర్వహించారు. ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో బీసీ కమిషన్‌సభ్యులు బాలలక్ష్మీ

*జనగామ టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మీ గురువారం జిల్లాలో పర్యటించి బతుకమ్మ కుంటలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొని తోటి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. జిల్లాకు విచ్చసిన బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ కి బతుకమ్మ కుంట వద్ద ఆర్డీవో కొమురయ్య, డీసీపీ రాజమహేంద్రనాయక్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్‌లు మర్యాదపూర్వకంగా మొక్కను అందించి ఆమెను స్వాగతించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ కుంటలో బతుకమ్మ సంబరాలు నిర్వహించగా బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ పాల్గొని మహిళలతో లయబద్ధంగా నృత్యంచేసి స్ఫూర్తినిచ్చారు. ఈవేడుకల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని బతుకమ్మ వేడుకలను తిలకించారు. తహసీల్దార్ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టీచర్‌గా ఎంపికైన సౌజన్యకు సన్మానం

*బచ్చన్నపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



మండలం లోని ఆలీంపూర్ గ్రామం నుంచి డీఎస్సీ 2024లో తేలుకంటి సౌజన్య స్పెషల్ ఎడ్యుకేషన్ ద్వారా జనగామ జిల్లానుంచి ఎంపికైన సందర్భంగా తాజా మాజీ ఉపసర్పంచ్ కవిత తిరుపతిలు సౌజన్యను సన్మా నించి అభినందించారు. ఇది అరుదైన విషయమని, స్పెషల్ ఎడ్యుకేసన్ అనేది అన్నిరకాలుగా ఇబ్బందులు పడే విద్యార్థులకు మాత్రమే బోధించాల్సిన అవసరం ఉంటుందని, అందులో నిష్ణాతులైన వారికే నియామకం జరుగుతుందని, అటువంటి విషయాన్ని ఎంచుకోవడం చాలా ధైర్యం అని చెప్పాలని ఉపసర్పంచ్‌తెలిపారు. అదేవిధంగా పర్వతం తిరుపతి, రాష్ట్ర బీబీజే ఈడబ్ల్యు ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇటువంటి సబ్జెక్టు ఎన్నుకోవడం చాలా అరుదైన విషయమని, అటువంటి విద్యార్థులకు సేవచేయడం అనేది చాలా గురుతర బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో చింతల నరసయ్య తదితరులు పాలొనగని వారికి అభినందనలు తెలిపారు.

## బతుకమ్మ అలంకరణలో దర్శనమిచ్చిన ఉప్పలమ్మ అమ్మవారు

*జనగామటౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని అమ్మబాయి ఉప్పలమ్మ అమ్మవారు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ఉప్పలమ్మ అమ్మవారిని తంగేడు, గునుగు, బంతి, సీతజడ, చేమంతి తదితర పూలతో బతుకమ్మలా అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బతుకమ్మ రూపంలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

*చిల్పూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలంలో తీరొక్కపూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతికతను ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ. తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే పండుగ బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదిరోజుల పాటు రోజుకో రూపంలో బతుకమ్మను అలంకరించి ఆట పాటలతో పూలను అమ్మవారి స్వరూపంగా భావించి గౌరి దేవీని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈసందర్భంగా మహిళలు, చిన్నారులో తీరొక్క పూలతో బతుకమ్మలను సుందరంగా పువ్వులనుపేర్చి ఆకర్షణగా నిలిచారు. ఈసందర్భంగా ఆటపాటలు, నృత్యాలు, కోలాటాల బతుకమ్మ పాటలతో మహిళలుచిన్నారులు సందడి చేశారు. అనంతరం వాగులోగౌరమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, గ్రామసిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

*దేవరుప్పుల, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సాంస్కృతిక సత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ. తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే పండుగ బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదిరోజుల పాటు రోజుకో రూపంలో బతుకమ్మను అలంకరించి ఆట పాటలతో పూలను అమ్మవారి స్వరూపంగా భావించి గౌరి దేవీని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈసందర్భంగా మహిళలు, చిన్నారులో తీరొక్క పూలతో బతుకమ్మలను సుందరంగా పువ్వులనుపేర్చి ఆకర్షణగా నిలిచారు. ఈసందర్భంగా ఆటపాటలు, నృత్యాలు, కోలాటాల బతుకమ్మ పాటలతో మహిళలుచిన్నారులు సందడి చేశారు. అనంతరం వాగులోగౌరమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, గ్రామసిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## కోడూరు శివకుమార్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :*

మండలంలోని కొన్నె గ్రామంలో తేలునర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కోడూరు శివకుమార్‌గౌడ్ పరామర్శించారు. ఈసందర్భంగా వారికి మనోధైర్యాన్ని కల్పించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా శివకుమార్‌ను గ్రామస్థులు పలువురు అభినందించారు. కార్యక్రమంలో మల్గా సిద్దిరాములు, యాట రామచంద్రయ్య, పిట్టల ఇస్తారి, తేలు శ్రీనివాస్, తేలు కిష్టయ్య, కుందారపు దశరథ, నీరటి బైరయ్య, కొమ్ము ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# సంబురంగా సద్దుల బతుకమ్మ

*నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజల ఆచార సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను నర్సంపేట ప్రజలు ఎంతో సంబురంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజులు రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి ఎంతో ఆనందోత్సవాలతో ఆడుకునే ఈ పండుగను పురస్కరించుకొని చివరి రోజు అయిన గురువారం ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆయా గ్రామాల శివారులో ఏర్పాటు చేసిన మైదానాలలో బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో అలరించారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో అంగడి సెంటర్ నెక్కొండ రోడ్డు, పాఖాల రోడ్డు మహబూబాబాద్ రోడ్డు మల్లంపల్లి రోడ్డులలో మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా మహిళలు ఆటపాటలు నిర్వహిస్తుండగా వర్షం అంతరాయం కలిగించడంతో మహిళలు కొంత నిరాష వ్యక్తం చేశారు.

**దుగ్గొండిలో....:**మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని తిమ్మంపేట, మహ్మదాపురం, మద్రిపల్లి, బల్వంతపురం, మల్లంపల్లి పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను చేతులో



పట్టుకొని ఊరి చివర కెళ్లి బతుకమ్మలను ఒక చోట పెట్టి ఆటపాటలతో పాడుకొని అనంతరం వాయినాలు ఇచ్చుకొని, ఆయా గ్రామాల చెరువులలో నిమజ్జనం చేశారు.

**ఖానాపురంలో...:**సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు తీరొక్క పూలతో భక్తి శ్రద్దలతో పేర్చిన బతుకమ్మలను గ్రామ శివారులోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. కాగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా బతుకమ్మ పాటలతో, నృత్యాలతో అలరించారు. ఈ వేడుకలకు ఖానాపురం పంచాయతీ అధికారులు, సిబ్బంది పూర్తి ఏర్పాట్లు చేయగా, పోలీసులు శాంతిభద్రత చర్యల్లో తలమునుకలయ్యారు.

**చెన్నారావుపేటలో....:**సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ వేడుకలు చివరకు సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిశాయి. ఉదయం నుండి ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. ప్రతి యేటా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే వుడుకలకు కాస్త వర్షం ఆటంకం కలిగినప్పటికి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వేదికల వద్ద వయో బేధం లేకుండా మహిళలు బతుకమ్మలతో అలరించారు. అనంతరం గ్రామ చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకొని పిల్లాపాపలతో సిరి సంపదలతో చల్లంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. వేడుకలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఆయా గ్రామాల్లో తగిన వసతులు ఏర్పాటు చేశారు.

**నల్లబెల్లిలో....:**మండలంలోని బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామ సమీపంలో ఉన్న చెరువు కట్టపై ఆటపాటలతో బతుకమ్మను ఆడుతూ ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి.

## డీఎస్సీలో తిమ్మంపేట విద్యార్థుల ప్రతిభ

*దుగ్గొండి, అక్టోబర్ 10, ప్రభాతవార్త*







మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు డీఎస్సీలో కొలువులు సాధించారు. సౌడారపు రాజు పోలీసు ఉద్యోగం చేస్తూ మరోసారి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీఎస్సీలో పరీక్ష రాయగా డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారన్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన చాపర్తి సంతోష్ గతంలో రిసిడెన్షియల్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో పరీక్ష రాయగా స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామకం అందుకున్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన ఉండ్రాతి పరమేష్ డీఎస్సీలో పరీక్ష రాయగా ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారన్నారు. సౌడారపు రాజు, చాపర్తి సంతోష్, తిమ్మంపేట ఆదర్శ విద్యానికేతన్ పాఠశాలలో చదువుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ అక్కపెల్లి సాంబశివుడు అన్నారు. కాగా ఉండ్రాతి పరమేష్, ఏకలవ్య పాఠశాలలో చదువుకున్నాడన్నారు. ఈ ముగ్గురిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. నిరుపేద విద్యార్థులు తల్లిదండ్రులు కన్న కళలను నెరవేర్చారన్నారు.

## బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నెక్కొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో బక్కి ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మాజీ జడ్పీటిసి బక్కి కవిత అశోక్, బక్కి రాజేందర్ బక్కి నరేష్‌లు ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, మామిళ్ల మల్లారెడ్డి, చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, నాయకులు తంశెట్టి సాంబయ్య, వడ్డె సురేష్, బక్కి కుమారస్వామి, పున్నం శ్రవణ్‌రెడ్డి, పోకల ముని మామిళ్ల చిన్న మల్లారెడ్డి, దాసరి సంపత్, అనుముల సామిరెడ్డి, కన్నె వెంకన్న, మహిళా సంఘం అధ్యక్షురాలు నల్లపు స్వరూప, దొంగరి స్వరణ, నర్సింగ్, రాజు, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ గొడవతో రోడ్డెక్కిన కాంగ్రెస్ శ్రేణులు

*నల్లబెల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పక్కనే ఉన్న ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు చేపట్టాలే తప్పా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫెక్సీలపై టిఆర్ఎస్ పార్టీ నాయకులు తొలగించే ప్రయత్నం చేయడం మంచిది కాదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీని కూలదోసే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య



వాగ్వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు దూషణలు చేసుకుంటూ మండల కేంద్రంలో భారీ ఎత్తున గొడవకు దిగారు. ఇది గమనించిన స్థానిక పోలీసులు ఇరు పార్టీల వారికి సర్ది చెప్పడంతో పాటు ఎటువారిని అటు పంపించేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఫెక్సీ చించి వేయడంపై మా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సంబంధం లేదని కావాలనే మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీలను తొలగిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది గమనించిన పోలీసులు సర్ది చెప్పి అక్కడి నుంచి పంపించేశారు.

# నర్సంపేట వార్త



**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## లోలెవల్ కాజ్వేను పరిశీలించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం మాదన్నపేట రోడ్డులోని పెద్దకాలువ లోలెవల్ కాజ్వేను పరిశీలించారు. నర్సంపేట నుంచి మాదన్నపేటకు పోయే ప్రధాన రహదారి నర్సంపేట సమీపంలో ఉండగా ప్రతి సంవత్సరం వర్షాలకు లోలెవల్ కాజ్వే నిండి ప్రవహిస్తుంటుంది. ఈ రహదారి గుండా నిత్యం మండల కేంద్రానికి బస్సులు, ఆటోలు, టూవిలర్లు వస్తుంటాయి. నాగుర్లపల్లి మాదన్నపేట, బాంజిపేట, చంద్రయ్యపల్లి గ్రామాలతో పాటు ఇతర తండాలకు పోవడానికి ఈ కాజ్వే నుండి వెళ్లాల్సి ఉంటుంది. ఈ కాజ్వే కృంగి పోయి శిథిలావస్థకు చేరడంతో ఎమ్మెల్యే మాధవరెడ్డి పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.

## జనాన్ని చదరకొట్టిన పోలీసులు

*నల్లబెల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల జరిగిన ఫ్లెక్సీల గొడవతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకోగా పోలీసులు ఇరు పార్టీలను చదర గొట్టారు. అంతకు ముందు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎటువారిని అటు పంపించిన క్రమంలో బిఆర్ఎస్ కార్యాలయానికి సంబంధించిన షెటర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు లేపి అందులో ఉన్న కుర్చీని పగలకొట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకొని వారించారు. మరోమారు ఈ సంఘటనతో మండల కేంద్రంలో అలజడి అంబరాన్ని అంటింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, ఇరు పార్టీల నాయకులను చెదర గొట్టారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న షాపులను మూయించి మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఈ సంఘటన మండలమంతా దావణంలా వ్యాపించింది. ఏదేమైనప్పటికి గత 35 సంవత్సరాల నుండి బతుకమ్మ దసరా ఉత్సవాలను తిలకించేందుకు చుట్టు యాబై గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి ఉన్న ప్రత్యేకతను గమణించి తిలకించేందుకు వస్తారని అలాంటిది ప్రపథమంగా మండల కేంద్రంలో బతుకమ్మ దసరా పర్వదినాలకు ముందు ఇలా పార్టీల గొడవలు జరుగడం బాదాకరమని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట గ్రామీణ సిఐ సాయిరమణ, నర్సంపేట పట్టణ సిఐ రమణమూర్తి, నెక్కొండ సిఐ చంద్రమోహన్‌తో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మండల కేంద్రానికి చేరుకొని గొడవను సర్దు మనిగేలా చేసి ఇరు పార్టీలను మండల కేంద్రం నుంచి ఎటువారిని అటు పంపించేశారు. దీంతో నల్లబెల్లి గ్రామ ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

## దుర్గామాత అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

*ఖానాపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దుర్గామాత అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చింది. మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో ఆచార్యులు పర్వతపు శివశాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని కొత్తూరు రంగాపురం, బుదరావుపేట, అశోక్‌నగర్ గ్రామాల్లో కూడా అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన పనులను తనిఖీ చేసిన కలెక్టర్

*గణపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

గణపురం మండలం మైలారం వద్ద శుక్రవారం జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గణపురం మండలం, మైలారంలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం సాయంత్రం మైలారం వద్ద ఏర్పాట్లు పరిశీలించి



అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...శుక్రవారం ఉదయం 10 గంటలకు మొదటి దశలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఇట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యఅతిధిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## దేశసేవ కోసం మేము సైతం

### -భారతీయుల్లో స్ఫూర్తిని నింపేందుకు దివ్యాంగుల ప్రయత్నం

*చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ప్రజల్లో దేశభక్తిని నింపేందుకు దివ్యాంగులు ముందుకు వచ్చారు. ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు గ్రామంలో నిర్వహించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చిట్యాల బండ పద సంచలనలో భాగంగా అంగవైకల్యాన్ని కూడా లెక్క చేయకుండా ధర్మం కోసం, దేశం కోసం, దేశ సంప్రదాయాల కోసం మేము సైతం అంటూ.. పద సంచాలనలో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అవయవాలు అన్ని సక్రమంగా ఉన్నా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనకుండా చూస్తూ వెళుతూ ఉంటారు. అయితే దివ్యాంగులైన ముగ్గురు వ్యక్తులు తమ సొంత ఖర్చులతో, నిస్వార్థంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామని భావిద్వేగాలతో తెలియపరచడం వారికి దేశం పట్ల ఉన్న గౌరవం వ్యక్తం అవుతుంది. వారితోపాటు చిన్నపిల్లలు సైతం గనవేశ ధారణలో స్వయంసేవకులుగా పాల్గొని తమ తమ దేశభక్తిని చాటుకున్నారు. దేశంకోసం ఒకటై చేయి చేయి కలుపుదాం సేవ చేయ కదులుదాం అందరం కలిసి పోరాడితేనే దేశాన్ని రక్షించగలం అనేది అందరి నినాదంగా మారాలని పలువురు ఆకాంక్షించారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*

తీజ్ ఉత్సవాలు లంబాడీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా నిలుస్తాయని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం సాయంత్రం భూపాలపల్లి రూరల్ మండలంలోని కమలాపూర్, గొల్లబుద్దారం గ్రామాల్లో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంకు హాజరైన ఎంఎల్ఏకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీజ్ పండుగలో లంబాడీలంతా ఏకతాటిపైకి వచ్చి ఉత్సవాలు నిర్వహించుకోవటం అభినందనీయమని అన్నారు. తీజ్ ఉత్సవాలు ప్రతి ఏటా లంబాడీ కులానికి చెందిన పెళ్లికాని యువతులు ఎంతో నిష్టతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో గోదుమ విత్తనాలను పెంచుతారని అవి మొలకెత్తిన తర్వాత యువతులు తమ తలపై పెట్టుకొని నాట్యం చేస్తూ ఆటపాటలతో ఈ ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ఆలవాలమైన సద్దుల బతుకమ్మ వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. గౌరమ్మా మమ్మల్ని చల్లంగా చూడమ్మా అంటూ మా జీవితాలను బంగారుమయం చేయాలని మా కుటుంబాలను చల్లగా చూడాలని కోరుతూ సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు సాంప్రదాయాల ప్రకారం పలు రకాలకు చెందిన పూలతో బతుకమ్మను ఉపవాస దీక్షలో బతుకమ్మ పేర్చి మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లో నిమజ్జనంకు తరలించారు. పట్టణంలోని సుభాస్‌కాలనీ రామాలయం, సంతోషిమాత ఆలయం, హనుమాన్ టెంపుల్ సమీపంలోని పాత ఎర్ర చెరువు, జవహర్‌నగర్, సింగరేణి రెస్క్యూ కార్యాలయం, బిఆర్ అంబేద్కర్ స్టేడియం, మిలినియం క్వార్టర్స్ వద్ద గల ప్రదేశం, 8 ఇంక్లయిన్ కాలనీ, రామప్ప కాలనీల వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశాలకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సద్దుల బతుకమ్మను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటి పాలకవర్గం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఫ్లడ్ లైట్‌లను ఏర్పాటు చేసినట్లు చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కమీషనర్ రాజేశ్వర్ తెలిపారు. ప్రధాన రహదారిపై రాకపోకటను నియంత్రించటం కోసం భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ ఆద్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఇదిలా ఉండగా గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, గణేష్ చౌరస్తా వద్ద పూల దుకాణాలతో ఆయా ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి.

## ఈడబ్ల్యూఎస్ కోటా కింద ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ 2024 నియామకాలలో ఏజన్సీ ప్రాంతంలో ఉన్న ఖాళీలు మైదాన ప్రాంత గిరిజనేతరుల్లో భర్తీచేయటం ద్వారా, ఈడబ్ల్యూఎస్ కోటా వల్ల గిరిజన ప్రాంతంలోని గిరిజన ఏజన్సీ అభ్యర్థుల మార్కులు మెరిట్‌లో వచ్చినా కూడా ఉద్యోగం రాకపోవటం అన్యాయమని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అద్యక్షుడు గుగులోత్ సంతోష్‌నాయక్ అన్నారు. ఏజన్సీ ప్రాంతంలోని ఖాళీలు ఏజన్సీ అభ్యర్థులతో భర్తీచేయాలని, జీవో ఎంఎస్ నెంబర్ 3 ప్రకారం పునరుద్దించాలని, గిరిజనులకు కల్పించిన పది శాతం రిజర్వేషన్‌లను వెంటనే అమలు చేయాలని జీవో నెంబర్ 24 ప్రకారం పకడ్బందిగా అమలు చేసి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. గిరిజన ఏజన్సీ స్పెషల్ డిఎస్సీని తక్షణమే విడుదల చేయాలని, ఈడబ్ల్యూఎస్ నకిలీ ధృవీకరణ పత్రాలు సమర్పించి అగ్ర కులాల్లో నిరుపేదలమని చెప్పి నిమ్న వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కాల్సిన ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

## ఘనంగా సింగరేణి ఆద్వర్యంలో ఫ్యామిలీ డే

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో ఫ్యామిలీ డే కార్యక్రమంను పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జీఎం సయ్యద్ హబీబ్‌హుస్సేన్, సేవా అద్యక్షురాలు జమాబేగం హాజరయ్యారు. ఈసందర్భంగా ఫ్యామిలీ డే సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఎస్ఓటుజిఎం కవీంద్ర, ఏజంట్ వెంకట్రామిరెడ్డి, పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## హమాలీలకు దుస్తుల పంపిణీ

*చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం హమాలీలకు గోదాం ఇన్చార్జి గంగాధరి రాజు గురువారం దుస్తుల పంపిణీ చేశారు. ప్రతి ఏటా దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని హమాలీలకు ప్రభుత్వం యూనిఫామ్‌లు అందిస్తూ ఉంటుందని గోదాం ఇంచార్జి రాజు తెలిపారు. కార్యక్రమంలో హమాలీలు సరికొమ్ముల సురేష్, గుర్రపు నరసయ్య, ఆరేపల్లి సమ్మయ్య, శ్రీనివాస్, కటుకూరి కుమార్, ములుగురి ఐలయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*రేగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండలంలోని సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి పాటలతో ఆడిపాడారు. కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఒక్కేసి పువ్వేసి చందమామ..చిత్తు చిత్తుల బొమ్మ...అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశీధర్ రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మలను తీసుకువెళ్లారు. మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎన్ సందీప్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.

## నేడు సింగరేణి ఉద్యోగులకు విందు కార్యక్రమం

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



సింగరేణి కార్మిక కుటుంబాలకు శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద అవగాహన సదస్సుతో పాటు విందు కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు సింగరేణి కార్మికుల అభిప్రాయం మేరకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ఆద్వర్యంలో కూరగాయల విందు భోజనంను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంకు ఐఎన్‌టియుసికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**-మహిళలు మెట్టినింటి నుండి పుట్టింటికి రావడంతో**

**-కోలాహలంగా మారిన మానుకోట**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్10,ప్రభాతవార్త:*

సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక బందం చెరువు వద్ద గురువారం ప్రముఖ వ్యాపారవేత్త చిందిరాల జ్ఞానేశ్వర్-అరుణ దంపతులు తమ సొంత ఖర్చులతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో ఈ వేడుక ముగుస్తుంది. చివరి రోజు తీరొక్క పూలు తంగేడు, గునుగు, టేకు, బంతి, చేమంతి,



గులాబి తదితర పూలతో బతుకమ్మను పేర్చి మద్యలో గుమ్మడి పువ్వుతో చేసిన గౌరమ్మను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసంతో ఉండి గౌరీదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణం నుండి డప్పుచప్పుళ్లు, నృత్యాలతో సమీపంలోని ఆలయాల్లో, చెరువులు, కుంటల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేసి వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు వేస్తూ ప్రత్యేక నృత్యాలతో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మఘాట్ వద్దకు చేరుకున్న తర్వాత చిన్ననాటి స్నేహితులతో కలసి కష్టసుఖాలు తెలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొని సంతోషం లో మునిగిపోయారు. బతుకమ్మ పండుగ కులమతాలకు అతీతంగా చిన్నాపేదా తేడా లేకుండా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఆటపాటలు పూర్తి అయ్యాక బతుకమ్మలను నీళ్లలో నిమజ్జనం చేశారు. వారి వెంట తెచ్చుకున్న ప్రసాదాలను ఒకరికొకరు పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు కృష్ణకుమారి, దొంతు ఆశకుమారి, లత, ఆశ, లక్ష్మి, అమృత, జోత్స్న, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*మరిపెడ,అక్టోబర్10,ప్రభాతవార్త:*




సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజులపాటు గ్రామాల్లో బతుకమ్మ వేడుకలతో సందడి వాతావరణం నెలకొంది. మహిళలు ప్రొద్దునే లేచి తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో భక్తిశ్రద్ధలతో మహిళలు బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. మహిళలు ఆటపాటలతో హోరెత్తించారు. ఒక్కేసి పువ్వేసి చందమామ.., శ్రీలక్ష్మి మహిమలు గల గౌరమ్మ చిత్రమై తోచునమ్మ గౌరమ్మ.. రామరామ ఉయ్యాలో అంటూ ప్రకృతి పరవసించే పాటలతో మహిమరపించారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా గౌరీ పూజలు ఆచరించారు. సాయంత్రం బతుకమ్మ ఘాట్లు, ఊరి చివర ఉన్న చెరువు ప్రాంతాలకు డప్పుచప్పుళ్లు, కోలాటాల మద్య మహిళలు బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లి ఒక చోటు ఏర్పాటు చేసి వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తర్వాత ఊరు చివరలోని కొండ సముద్రంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్‌గా వెంకటేశ్వర్లు

*బయ్యారం,అక్టోబర్10,ప్రభాతవార్త:*

మండలంలోని మొట్లతిమ్మాపురం గ్రామానికి చెందిన బిజ్జ వెంకటేశ్వర్లు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఎన్నికకు కృషిచేసిన పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, నాయకులు సంపత్, చందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపేందర్, వెంకటపతి, శ్రీను, బాబా, నర్సయ్య, శ్రీనివాస్, రఘుపతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

**-క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన**

**-కిసాన్ పరివార్ సిఈఓ వివేక్**

*కురవి,అక్టోబర్10,ప్రభాతవార్త:*



క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని కిసాన్ పరివార్ సిఈవో వివేక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన డై అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌ను బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. క్రీడల నిర్వహణకై రూ. 1,01,116/- సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పండగ సమయంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరం అన్నారు. క్రీడలతో స్నేహబావం పెంపొందుతుందన్నారు. కిసాన్ పరివార్ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కురవి మండల ఇంచార్జ భీమానాయక్, సీనియర్ జర్నలిస్టు డి.వై గిరి, జెర్రిపోతుల రంగన్నగౌడ్, సీరోలు మండల ఇంచార్జ విష్ణునాయక్, డోర్నకల్ ఇంచార్జ రాంమూర్తి, నర్సింహులపేట ఇంచార్జ గణేష్, మరిపెడ ఇంచార్జ వెంకన్న, వెంకటేశ్వర్లు, రవి, మేనేజర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత పూజలు

*కురవి,అక్టోబర్10,ప్రభాతవార్త:*

దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి విగ్రహం వద్ద గణపతి రుద్రహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చండీహోమం, లక్ష్మిగణపతి హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, సిబ్బంది రవి, జగన్, జితేందర్, రమేష్, శ్రీనివాసులు, విజయ్, తేజశర్మ, పుణ్యమూర్తి, విజయ్, అభిలాష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*కురవి,అక్టోబర్10,ప్రభాతవార్త:*



మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి సాయంత్రం సమయంలో నూతన వస్త్రాలు ధరించి సమీపంలోని బతుకమ్మ ఘాట్, చెరువుల వద్దకు తీసుకెళ్లి వేడుకలను నిర్వహించారు. కురవి మేజర్ గ్రామపంచాయతీలో మహిళలు బతుకమ్మలతో గ్రామ పురవీదుల గుండా కురవి పెద్దచెరువు వద్దకు చేరుకొని అక్కడ బతుకమ్మలను ఉంచి వాటి చుట్టూ చేరి ఆటపాటలతో సాంప్రదాయ బద్ధంగా వేడుకలను నిర్వహించారు. పోయిరావమ్మ గౌరమ్మ అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్‌ను పూర్తిచేసుకోవాలి

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**

*మహబూబాబాద్,అక్టోబర్10,ప్రభాతవార్త:*



పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్‌ను ధరఖాస్తు దారులు త్వరితగతిన పూర్తిచేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ గతంలో ఎల్‌ఆర్‌ఎస్ కింద రూ.1000 కట్టిన వారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో సంప్రదించి ధరఖాస్తు పెండింగ్ వివరాలను తెలుసుకొని రెండవ పెమెంట్‌ను చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి మోబైల్ యాప్‌లను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారికి సహకరించాలని కోరారు. ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రత్యక్ష దైవాలుగా ప్రజలకు వైద్యసేవలందించాలి

*గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:*



ప్రాణాపాయం నుండి రక్షించి పునర్జన్మ అందించే వైద్యులు ప్రత్యక్ష దైవాలతో సమానం అందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు మెరుగైన వైద్యసేవలందించాలని సేవాలాల్ సేనా మండల అధ్యక్షులు గుగులోత్ సాయికుమార్ కోరారు. ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌ను నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, పూలమాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతు వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అందిస్తున్న వైద్యసేవలకు గుర్తింపుగా గార్ల బయ్యారం డిడిఓగా బాద్యతలు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావంతో చేస్తున్న సేవలు ఏనాటికైనా ఒక మంచి గుర్తింపు లభిస్తుందని అందుకుగాను వైద్యులు రాజ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతపదవులు అలంకరించి వైద్యసేవలో కొనసాగాలని వారు కోరారు. బిఎస్పి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న, సంపత్‌నాయక్, తదితరులున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

చిన్నగూడూరు,అక్టోబర్10,ప్రభాతవార్త



సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తొమ్మిదిరోజుల పాటు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి తమ సమీపంలోని చెరువులు, కుంటలు, బతుకమ్మ ఘాట్‌ల వద్దకు తీసుకెళ్లి అక్కడ ఉంచి వాటి చుట్టూ చేరి ఆటపాటలు, కోలాటాలతో సంబరాలు నిర్వహించుకొని బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఆడపడుచులు తమ చిన్ననాటి స్నేహితురాళ్లను పలుకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. బతుకమ్మలను సాగనంపిన అనంతరం గౌరమ్మ దగ్గర ఉన్న పసుపు కుంకుమతో తోటి మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. తమ వెంట తెచ్చిన తీర్థప్రసాదాలు పంచి పోయిరావమ్మ గౌరమ్మ అంటు వెనుదిరిగారు.

## సద్దుల బతుకమ్మ సంబురాలు

దంతాలపల్లి,అక్టోబర్ 10,ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలను గురువారం మహిళలు బతుకమ్మను ఆట, పాటలతో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో అడపడుచులతో సందడి వాతావరణం నెలకొంది.

## కిసాన్‌పరివార్ చెక్కు అందచేత

చిన్నగూడూరు,అక్టోబర్10,ప్రభాతవార్త



మండలంలోని తుమ్మల బండ చెరువు తండాకు చెందిన భూపాల్‌నాయక్ టీం సభ్యుడు చిన్నగూడూరు మండల ఇంచార్జ్ శంకర్ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కిసాన్ పరివార్ సిఈవో డాక్టర్ వివేక్ గురువారం అతన్ని పరిశీలించి ఓదార్చారు. కిసాన్ పరివార్ అండగా ఉంటుందని భరోసా కల్పించి, రూ.10వేల చెక్ ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట ఆయా మండలాల ఇంచార్జీలు ఎడెల్లి వెంకన్న, బానోత్ విష్ణునాయక్, రామ్మూర్తి, శివవర్మ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోయి రావమ్మా గౌరమ్మ

**గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మ**

**-సద్దుల బతుకమ్మతో ఘనంగా**

**ముగిసిన బతుకమ్మ వేడుకలు**

గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయలకు అద్దం పట్టె బతుకమ్మ వేడుకలు మండంలోని అన్ని గ్రామాలలో మండలప్రత్యేక అధికారుల ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శుల ఆద్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి 9వ రోజైన (దుర్గాష్టమి) సద్దుల బతుకమ్మ ఘనంగా జరుపుకునేందుకు తెల్లవారు జామునే ఆడ,మగ పిల్లలు పెద్దవారు లేచి ఇంటింటి అన్వేషణతో పాటు అడవిలో ఈకాలంలో అరుదుగా పూసే తంగేడు, గూనుగుపూలు, గుమ్మడిపూలు, సీతమ్మజడపూలు, మందార, బీరపూలు, గోరంటపూలు, రుద్రాక్షపూలు, టేకుపూలు, తీరొక్క పూలు సేకరించి పోటీపడుతు భారిగా అలంకరించి పసుపుతో గౌరమ్మను తయారు చేసి సేకరించిన పూలతో వైభవంగా సద్దుల బతుకమ్మను పేర్చడం తెలంగాణ బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాలను తూచా తప్పకుండా పాటిస్తు భవిష్యత్ తరాలకు అందించాలనే గత సంవత్సరం కన్నా మిన్నగా సంబురాలు చేశారు. బతుకమ్మలను ప్రతి ఇంటి నుండి ఆడపిల్లలు, మహిళలు నెత్తిన మోస్తు పురవీధుల గుండా బయలుదేరగా, పంచాయితీ ఆద్వర్యంలో బతుకమ్మలను డీజే బతుకమ్మ పాటలు, బ్యాండు మేళాల మద్య బొడ్రాయమ్మ తల్లిని ధరించుకొని అటు నుండి ప్రతి యేటా ఆడుకొనే పాఖాల ఏటి ఒడ్డున బతుకమ్మ తల్లి బిడ్డల విగ్రహం వద్దకు చేరుకున్నారు. సిపిఎం పార్టి నాయకురాలు కందునూరి సుజాత ఆద్వర్యంలో వివిధ రకాల పూలతో పేర్చిన భారి సద్దుల బతుకమ్మ ఆకర్షిణీయంగా నిలిచింది, బతుకమ్మల చుట్టు మహిళలు నిలబడి చప్పట్లు కొడుతు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు మాతల్లి బతుకమ్మ ఉయ్యాలో అంటు డిజే పాటలు, ఆటలు, కోలాలటాలు వేస్తు సంబరంగా ఆడారు. అనంతరం పసుపుతో చేసిన గౌరమ్మకు మహిళలు భక్తిగా పూజలు చేసి తయారు చేసిన తీపి వంటకాలను నైవేద్యంగా ఆరగింపచేసి ఇచ్చుకున్నావమ్మా వాయినం, పుచ్చుకోవమ్మా వాయినం అంటు పోయి రావమ్మ గౌరమ్మ అంటు పాఖాల ఏటిలో నిమజ్జనంగా బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి సాగనప్పారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామపంచాతీలలో మాజీసర్పంచులు అజ్మీర బన్సిలాల్, బాణోత్ లావణ్య, వట్టంజానకీరాణి, మోతిలాల్, జ్యోతి, శంకర్, భారతి, భూక్యబుజ్జి, ఎన్.జ్యోతి, ప్రవళిక, బాబురావు, తారాబాయి, రాంబాయి, రుక్మిణి, సక్రు, మాజీఎంపిటిసిలు గుండెబోయిన నాగమణి, మంజుల, సుగుణాదేవి, ఉపసర్పంచ్ ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, వివిధపార్టిలకు చెందిన నాయకులు, ఆయా పంచాయితీల కార్యదర్శులు, కిషన్, సిబ్బంది దాపు, సైజాద్, కిషోర్, కలీం, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

**తొర్రూరు వార్త**

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

నెల్లికుదురు,అక్టోబర్ 10,ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురష్కరించుకుని అయా గ్రామాల్లో చెరువుల వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌ల వద్ద బతుకమ్మ సంబురాలకోసం అధికారులు సర్వాంగ సుందరంగా విద్యుత్ వెలుగులతో సిద్దం చేశారు. కాగ సద్దుల బతుకమ్మ కోసం మహిళలు వివిద రకాల పూలతో ఎంతో భక్తిశ్రద్దలతో పేర్చిన బతుకమ్మలను చేతబూని చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్‌ల వద్దకు చేరుకుని బతుకమ్మలన్నీ గుంపులు, గుంపులుగా ఒకే చోట ఉంచి డిజే పాటలు, కోలాటాల మద్య అంగరంగ వైభోవంగా బతుకమ్మను ఆటపాటల అనంతరం పోయిరా.. బతుకమ్మ పోయిరామ్మంటూ నిమజ్జనం చేశారు. నిమజ్జన ప్రదేశాల్లో పోలీసుల అప్రమత్తంగా ఉంటూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్దానిక ఎస్సై రమేష్‌కుమార్ చర్యలు చేపట్టారు.

## బతుకమ్మ విగ్రహా ఆవిష్కరణ

ఇనుగుర్తి,అక్టోబర్ 10,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గుంటి చెరువు సమీపంలో సద్దుల బతుకమ్మ పండుగను పరష్కరించుకుని బతుకమ్మ విగ్రహాలను స్ధానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ సతీమణి ఉమామురళినాయక్ గురువారం ఆవిష్కరించారు. కీర్తిశేషులు ఆనందపు నారాయణ ప్రభుత్వ ఉపాద్యాయులుగా కొనసాగుతూ గ్రామంలోని రైస్‌మిల్ నడిపేవారు నారాయణ కుమారులు నలుగురు పెద్ద కుమారుడు రవిబాబు డాక్టర్, రెండో కుమారుడు మధుబాబు, మూడవ కుమారుడు సాఫ్టెవేర్ ఉద్యోగి, నాల్గవ కుమారుడు కాంట్రాక్టర్ తన పుట్టిన ఊరుమీద అభిమానంతో స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనందపు కుటుంబ సభ్యులు, మండల, జిల్లా నాయకులు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ నూతనకమిటి ఏకగ్రీవం

**-మండలఅద్యక్షులుగా**

**లింగాలఉమేష్, ప్రధానకార్యదర్శిగా**

**దార్నవీరన్న, కోశాదికారిగా**

**గట్టునరేందర్**

గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:



మండల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ నూతన కమిటిని ఏకగ్రీవం చేశారు. గురువారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో ఎరువుల దుకాణాల వ్యాపారస్థులు సమావేశమైనారు. ఈసందర్బంగా ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ మండల అద్యక్షులుగా లింగాల ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా దార్నవీరన్న, కోశాదికారిగా గట్టు నరేందర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం తెలిపింది. ఈసందర్బంగా నూతనంగా ఎన్నికైన అద్యక్షులు లింగాల ఉమేష్ మాట్లాడుతు వర్షాలు సంమృద్దిగా కురిసి రైతన్నకు పంటలు పండి అధికదిగుబడి పొంది ఆర్థికంగా అభ్యున్నతిని సాధించాలని కోరారు. నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన డీలర్ల, సభ్యులకు కమిటి ఆద్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల సలహా, సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఆమోదిత మందులను ఉపయోగించుకుంటు సహకరించాలని కోరారు. అసోసియేషన్ బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి మావంతు కృషి చేస్తామన్నారు. పుల్లఖ:డం విద్యాసాగర్, మనోజ్‌కుమార్, పూనెం శ్రీనివాస్, సురేష్, తిరుపతిరావు, లింగాల భాస్కర్, మాళోత్ రమేష్, తదితరులున్నారు.

## కోలహలంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

ఇనుగుర్తి,అక్టోబర్ 10,ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను పురష్కరించుకుని మహిళలు సద్దుల బతుకమ్మ సంబురాలను అయా గ్రామాల్లోని చెరువుల వద్ద, బతుకమ్మ ఘాట్‌లు ఉన్నచోట బతుకమ్మ ఘాట్‌ల వద్ద గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు.

# హోరెత్తిన సద్దుల బతుకమ్మ వేడుకలు

## గ్రామగ్రామాన సందడే సందడి

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండలంలో గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గ్రామగ్రామాన ఈ వేడుకలు కనువిందు చేసాయి. ఈనెల 2న అమావాస్యరోజు బతుకమ్మ వేడుకలు ప్రారంభం కాగా మధ్యలో ఒకరోజు మినహా బుధవారం వరకు అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు జరిగాయి. చివరిరోజైన సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో బతుకమ్మ ఘాట్‌ల వద్ద భారీ ఏర్పాట్లు చేయగా ఆరోజు సాయంత్రం నుండి రాత్రి 9 గంటల వరకు ఈ వేడుకలు కొనసాగాయి. తీరొక్క పూలతో చిన్న బతుకమ్మల నుండి భారీ బతుకమ్మల వరకు పేర్చి వేడుకకు తరలించారు. గూడూరులో ప్రదర్శించిన ఏడడుగుల ఎత్తైన బతుకమ్మ అందరిని ఆకట్టుకుంది. ఇక్కడ బతుకమ్మ వేడుకలను తహసిల్దార్ స్వేత బతుకమ్మ





విగ్రహాలకు పూల మాలలు వేసి ఉత్సవాలను ప్రార ంభిం చారు. వర్షం కారణం గా సాయంత్రం వేళ కొంత నిరు త్సా హాన్ని కలి గించి నా ఆ తర్వాత వర ్షం జాడ లేకపోవడంతో మహిళలు రెట్టించిన ఉత్సాహంతో ఈ వేడుకల్లో పాల్గొ న్నారు. పో లీ సుల ు బందోబస్తు నిర్వహించారు. ఉత్తమ బతుక మ్మలకు బ హు మత ులు అంద జేసారు. చివరగా బతుకమ్మలను గూడూరులో పాకాలవాగులో, వివిధ గ్రామాల్లో అక్కడి నీటి వనరుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసారు.

## దుర్గామాతగా భక్తుల పూజలందుకున్న అమ్మవారు

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఎనిమిదవ రోజు అమ్మవారు దుర్గామాతగా భక్తుల పూజలందుకుంది. అవతారానికి తగిన విధంగా అమ్మవారిని ఎర్రరంగు చీరతో అలంకరించి భక్తులు పూజలు చేసారు. గూడూరులోని సనాతన శివాలయం, సాయిబాబా మందిరం, నర్సంపేట రోడ్డులోని మండపం వద్ద, అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి గ్రామాలలో నిర్వహిస్తున్న ఉత్సవ మండపాల వద్ద కూడా అమ్మవారిని దుర్గామాత రూపంలో దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు.

## రిక్షా ఎక్కిన పూల బతుకమ్మ

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

చేతుల్లో రావాల్సిన బతుకమ్మ ఏకంగా రిక్షా ఎక్కి ఘాట్ వద్దకు చేరుకుంది. ఈ దృశ్యం గూడూరు మండల కేంద్రంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో దర్శనమిచ్చింది. అందరి కంటే భిన్నంగా తమ బతుకమ్మ ప్రదర్శన ఉండాలని భావించిన ఓ కుటుంబం తీరొక్క పూలతో పేర్చిన భారీ బతుకమ్మను తమ ఇంటి నుండి ఉత్సవాలు జరిగే పాకాల వాగు వరకు రిక్షాలో ఎక్కించుకొని ఊరేగింపుగా వచ్చారు. ఘాట్ వద్దకు చేరుకున్న రిక్షా బతుకమ్మను అక్కడున్నవారంతా ఆసక్తిగా తిలకించారు.



## కొడిశలమిట్టలో వాలీబాల్ క్రీడోత్సవాలు

*గంగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



గత సంవత్సరం విద్యుద్ఘాతంతో మృతి చెందిన కొడుకు జ్ఞాపకార్థం అతని తండ్రి వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్న సంఘటన మండలంలోని కొడిశలమిట్ట గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కొడిశలమిట్ట గ్రామానికి చెందిన ఈసాల రాకేష్ గత సంవత్సరం విద్యుద్ఘాతానికి గురై అకాలమరణం చెందాడు. కాగా అతని జ్ఞాపకార్థం తండ్రి ఈసాల సారయ్య ఆధ్వర్యంలో ఆరు మండలాల స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్న క్రమంలో గురువారం ఆ క్రీడలను ప్రారంభించారు. క్రీడోత్సవాల్లో పాల్గొనే క్రీడాకారుల్లో తన కొడుకును చూసుకొని ఆనందించాలనే సంకల్పంతో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పులుసం నాగేశ్వర్‌రావు, కురసం రంగయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి పుల్సం సురేష్ పాల్గొన్నారు.

## ఇడబ్ల్యుఎస్ కోటా వల్ల తీరని అన్యాయం

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన డిఎస్సీ నియామకాల్లో ఎజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఖాళీలను మైదాన ప్రాంత గిరిజనేతరులతో భర్తీ చేయడం వల్ల అదే విధంగా ఇడబ్ల్యుఎస్ కోటా వల్ల గిరిజన ప్రాంతాల్లోని డిఎస్సీ గిరిజన అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని ఎస్టీవిఎస్ రాష్ట్ర వ్యస్థాపక అధ్యక్షుడు భానోతు రామన్ననాయక్ ఆరోపించారు. ఎజెన్సీలోని గిరిజన అభ్యర్థులకు మెరిట్ లభించినా ఉద్యోగాలు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలను ఎజెన్సీ గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, జిఓ 3ని పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేసారు. గిరిజనులకు కల్పించిన 10 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలన్నారు. ఎజెన్సీ ప్రాంతంలో జిఓ నం 24ను పటిష్టంగా అమలు చేయాలని, ఎజెన్సీ గిరిజన అభ్యర్థులకు ప్రత్యేక డిఎస్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసారు. జిల్లాలో కొందరు ఇడబ్ల్యుఎస్ నకిలీ ధృవ పత్రాలు సమర్పించి అగ్రకులాల్లో నిరుపేదలమని చెప్పి ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులకు దక్కాల్సిన ఉద్యోగాలను దక్కకుండా చేసారని ఆరోపించారు. ఇడబ్ల్యుఎస్ కోటా వల్ల గిరిజన అభ్యర్థులకు జరిగిన నష్టంపై స్థానిక గిరిజన ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి తగిన న్యాయం జరిగేలా చూడాలని రామన్ననాయక్ విజ్ఞప్తి చేసారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## గంగారం మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

*గంగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ఎజెన్సీలోని గంగారం మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఆడపడచులందరూ ఆరోజు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో సాయంత్రం బతుకమ్మఘాట్‌ల వద్దకు తరలివెళ్లారు. అక్కడ బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటాలు, నృత్యాలతో సందడి చేసారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల్లోని నీటి వనరుల్లో నిమజ్జనం చేసారు. గ్రామాల్లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మఘాట్‌ల వద్ద అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేసారు.

## రాయపర్తిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*రాయపర్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



రాయపర్తి మండలకేంద్రంలోని మంచినీళ్ల చెరువులో రాయపర్తి మండల ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మ సంబరలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను తొమ్మిదిరోజులపాటు కన్నులపండువగా నిర్వహించుకోగా చివరిరోజైన గురువారం సద్దుల బతుకమ్మ సంబురాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో పల్లెలన్నీ పూలవనాన్ని తలపించాయి. ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం మండలకేంద్రంలోని మంచినీళ్ల చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలను ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

### ఝాన్సీరాజేందర్‌రెడ్డిని పరామర్శించిన రాయపర్తి నాయకులు

*రాయపర్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త :*

కొద్దిరోజుల క్రితం ప్రమాదానికి గురై వైద్యుల సూచనమేరకు విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో వారి నివాసంలో రాయపర్తి మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డితోపాటు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య నాయక్, మండల ముఖ్యనాయకులు ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కుందూరు విక్రమ్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, గుగులోతు శ్రీనివాస్, మచ్చ రమేష్, కుంట రాజు, భాస్కర్, మునావత్‌రవి, పిరాని ప్రవీణ్, చెగోండ సాయికుమార్, బక్కతట్ల శేఖర్ పాల్గొన్నారు.

# రుణాల పంపిణీ లక్ష్యం సాధించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్,అక్టోబర్10,ప్రభాతవార్త:**
రుణాల పంపిణీలో నిర్ధేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వారికి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 2024-25కు సంబందించి పంట రుణాలు, స్వయం సహాయక, ఎస్సి,ఎస్టి రుణాలు, త్రైమాసికానికి వెయ్యి కోట్లు కాగా 1137కోట్ల లక్ష్యాన్ని సాదించారని గడువు పూర్తి అయ్యేలోపు పంట రుణ లక్ష్యాన్నా సాదించేలా బ్యాంకర్లు చోరవ చూపాలన్నారు. అయా రంగాల్లో బ్యాంకులు లక్ష్యానికి అనుగుణగా రుణాలు అందిస్తుండగా కొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉన్నాయన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ వందశాతం లక్ష్యం సాధనకై కృషిచేయాలన్నారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫి ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ధిపొందేలా చూడాలన్నారు. ఆయా శాఖలను సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తిస్థాయిలో లింకేజి రుణాలు పంపిణీ చేయాలని జాప్యం చేయవద్దన్నారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ దేబోజి బర్వన్, నాబార్డ్ ఎజిఎం చంద్రశేఖర్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణమూర్తి, జిఎండిఐసి సత్యనారాయణ, డిఆర్డివో మధుసూదన్‌రాజు, ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్

**మహబూబాబాద్,అక్టోబర్10,ప్రభాతవార్త:**
ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ టీ-ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోని షెడ్యూల్ ట్రైబ్(ఎస్టి)25మందికి రూ.67,81,379రూపాయలు, షెడ్యూల్ క్యాస్ట్(ఎస్.సి)ఇద్దరికి రూ.5,73,165 రూపాయలు మొత్తం 73లక్షల, 54వేల, 544రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబందనల ప్రకారం 27మంది ఎస్సి, ఎస్టి లబ్ధిదారులకు సబ్సిడి రుణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీప్రైడ్ తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లోని ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎ.సత్యనారాయణ, విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్, ఎస్టి,ఎస్సి సంక్షేమశాఖ అధికారులు, ఆర్డివో సాయిచరణ్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి..

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**మహాముత్తారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**
మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం ఎస్పీ అడవి ముత్తారం పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పనితీరు తెలుసుకుని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పోలీసులు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లో సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పిఎస్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి ఎస్ఐ మహేంద్ర కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయిపై, పేకాట పై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తిచేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. మండలంలో మావోయిస్టులు ఎలాంటి చర్యలకు దిగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్లోని రికార్డులను ఫైళ్లను, సక్రమంగా నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావు, స్థానిక ఎస్ఐ మహేంద్ర కుమార్, సీసీ ఫసియొద్దీన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





# రాష్ట్రం ఎలా పురోగమిస్తుందో తెలంగాణ సామాజిక దృక్పథం తెలియజేస్తుంది..

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
ఆర్థికవృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడికరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పదం 2024 తెలియచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో ముఖ్య



ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. .అభివృద్ధి, సంక్షేమానికి సంబందించిన సమగ్ర సమచారం ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఫార్మాస్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్రం యొక్క వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మరియు సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను తెలియచేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సమగ్ర సమాచారంతో పుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబూరావు, గణాంక అధికారి బి.జవహర్ లాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ వేడుక

**బయ్యారం,అక్టోబర్10,ప్రభాతవార్త:**
సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మహిళలు



బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఇతరరాష్ట్రాలకు తెలియజేస్తూ ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని మహిళలు తెలియజేశారు. ఉదయాన్నే తలంటు స్నానాలు చేసి తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి డప్పుచప్పుళ్ల మద్య బతుకమ్మ ఆటపాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోలాటాలు, నృత్యాల అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను పంచిపెట్టారు. అనంతర మహిళలు గౌరమ్మ వద్ద పసుపు కుంకుమలతో పోయిరావమ్మ గౌరమ్మ అంటు పాటలు పాడుతూ వెనుతిరిగారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి

భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త




సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా స్వయం ప్రతిపత్తిగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ సెక్రటరీ జనరల్ కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఏ నిర్ణయం తీసుకున్నా స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే విధంగా రాజకీయ జోక్యం లేకుండా స్వేచ్ఛగా ఉండే విధంగా చూడాలని కోరారు. ఈనెల 11న యాజమాన్యం కార్మికులకు ఉత్పత్తి, ఉత్పాదకతలపై అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై ఈనెల 11న నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తుందని, కాని అట్టి కార్యక్రమంను దసరా తర్వాత నిర్వహించాలని సూచించారు. దసరా సందర్భంగా కార్మికుల హాజరు శాతం తగ్గుముఖం పడుతుందని, కార్మికుల కుటుంబాలకు భోజనాలు ఏర్పాటు చేయటం సరికాదని, అవసరమైతే వారికి గిఫ్ట్‌లను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి రాంచందర్, సుధాకర్‌రెడ్డి, హైమత్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజాసమస్యలు తీర్చాలి

బచ్చన్నపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :



వీధి దీపాలు లేక చీకట్లోనే ఇక్కట్లు పడుతున్నారని మండలంలోని పోచన్నపేట గ్రామస్తుడు ఇంజ మనోహర్ ఆరోపించారు. మండలపరిధిలోని పోచన్నపేట గ్రామం గాఢాంధకారం అలుముకొని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వీధి దీపాలు వెలగకపోవడంతో పలువార్డుల్లో చిమ్మచీకట్లు అలుముకుంటున్నాయని, గత కొన్ని నెలలుగా ప్రజలను ఈ సమస్య పట్టి పీడిస్తున్నా అధికారులకు పట్టడం లేదన్నారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఫలితంగా వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతాయో ఎప్పుడు ఆరిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని, గ్రామంలో దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా భక్తులు దేవీ దర్శనానికి రాత్రివేళల్లో పూజలో పాల్గొనగేందుకు వస్తున్నారని, కాగా, వీధిలో లైట్లు లేకపోవడంతో ప్రజలు అంధకారలంలో వెళ్లుతూ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పొట్లపల్లి చక్రధర్‌రావుజ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్

చిల్పూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :



మండలంలోని పల్లగుట్టలోని యువత కోరిక మేరకు పొట్లపల్లి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన మాజీ చైర్మన్, శాశ్వత ధాత పొట్లపల్లి శ్రీధర్‌రావు యూత్ మేరకు టోర్నమెంట్ టెన్నిస్ బాల్‌క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ యువత క్రీడలల్లో రాణించి మంచి పేరు తీసుకరావాలని, అలాగే యువతకు గెలుపు ఓటమి సహజం అని గుర్తించాలని,ఫ్రెండ్స్ టోర్నమెంట్‌గా ఆడాలని తెలియచేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

బచ్చన్నపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంతోపాటు గ్రామాల్లో తీరొక్కపూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతికతను ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ. తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే పండుగ బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదిరోజుల పాటు రోజుకో రూపంలో బతుకమ్మను అలంకరించి ఆట పాటలతో పూలను అమ్మవారి స్వరూపంగా భావించి గౌరి దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈసందర్భంగా మహిళలు, చిన్నారులో తీరొక్క పూలతో బతుకమ్మలను సుందరంగా పువ్వులనుపేర్చి ఆకర్షణగా నిలిచారు. ఈసందర్భంగా ఆటపాటలు, నృత్యాలు, కోలాటాల బతుకమ్మ పాటలతో మహిళలుచిన్నారులు సందడి చేశారు. అనంతరం వాగులోగౌరమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, గ్రామసిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## రతన్‌టాటాకు శ్రద్ధాంజలి పాటించిన శ్రీధర్‌రావు

చిల్పూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :



ప్రముఖ దిగ్గజ వ్యాపారవేత్త టాటాసంస్థ వ్యవస్థాపకులు రతన్‌టాటా మృతిపట్ల చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శాశ్వత ధాత మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు నివాసం పల్లగుట్ట గ్రామంలో గురువారం ఉదయం సంతాపం వ్యక్తంచేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా కరోనా సమయంలో తెలంగాణను ఆదుకోవడం జరిగిందని, చాలామంది జీవితాలలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయేలా ఉండిపోయారన్నారు.

## రతన్ టాటా మృతిపట్ల నివాళులు

కేయూ ఎడ్యుకేషన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :



కేయూలోని హాస్టల్ కార్యాలయంలో ఆచార్య గాదె సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ, హాస్టల్ డైరెక్టర్ ఆచార్య రాజకుమార్‌రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రతన్ టాటా తన వ్యాపారంలో వచ్చిన లాభం 60శాతం జాతీయం చేశారని, ఆలాంటి గొప్ప వ్యక్తికి మేం ఇద్దరం నివాళులర్పించడం మా అదృష్టంగా భావిస్తున్నామని, ఈసందర్భంగా వారు తెలిపారు. భారతదేశంలో ప్రతీ వ్యాపారస్తులు రతన్ టాటా వలే కనీసం ఒక్కశాతం అయినా దేశ అభివృద్ధికి వెచ్చిస్తే భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో ముందుకెళ్లుతుందని, విద్యార్థులు వ్యాపార రంగంలో ముందుకెళ్లాలని రతన్‌టాటా వలే దేశాభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. టాటా అంటేనే ట్రస్టు అని, భూమి ఆకాశం ఉన్ననిన రోజులు ఆ ట్రస్టు పదిలంగా ఉంటుందన్నారు.

## ఉపాధ్యక్షుడిగా సుక్క ప్రభాకర్ నియామకం

హసన్ పర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన సుక్క ప్రభాకర్ అలియాస్ పోతరాజు ప్రభాకర్‌ను నియమించినట్లు రాష్ట్ర బాధ్యులు చీమ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జిల్లా బాధ్యులకు, రాష్ట్ర బాధ్యులకు ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ పండుగకు ప్రత్యేక బహుమతులు

**-గోలి రాజేశ్వర్ రావు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో మహిళా మణులకు బతుకమ్మ పండుగను ఏర్పాటు చేయగా మహిళా మనులకు ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి కనబర్చి ఆకర్షణీయంగా ఉన్న బతుకమ్మలకు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గోలి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో మనీ ప్రైజెస్ కన్వేషన్ బహుమతులను అందించనున్నట్లు వారు వారి తల్లిదండ్రైన కౌసల్య గౌరయ్యల జ్ఞాపకార్థంగా 10 బహుమతులను ప్రధానం చేస్తున్నట్లు వారు ప్రకటించారు. మొదటి బహుమతి రూ.2వేలు, రెండవ బహుమతి రూ.1,500, మూడవ బహుమతి 1000, 7 గురికి బహుమతులు, ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

## సింగరేణి భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంటులో అదనపు కాంట్రాక్టు కార్మికులుగా సింగరేణి భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ గురువారం మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సింగరేణి బొగ్గు గనుల కోసం భూములు కోల్పోయినటువంటి భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలని అందుకు చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

## సోలార్ విద్యుత్ ప్లాంటు కాంట్రాక్టు కార్మికులకు ప్రోత్సాహక బోనస్ అందజేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు**

**ఇఫ్టూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సోలార్ విద్యుత్‌ప్లాంటు కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేక ప్రోత్సాహక బోనస్ రూ.5వేలు అందజేయాలని కోరుతూ గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు ఆంగోత్ మంగీలాల్, చల్లా కాంతారావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, దేవేందర్, సతీష్, ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:

ఒక్కేసి.. పువ్వేసి..చందమామ..ఒక్కజాములాయే చందమామ..ఒక్క జాములాయే చందమామ..రామరామరామ ఉయ్యాలో...రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.కరకగూడెం మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో వందలాదిగా తరలివచ్చిన మహిళలు ఆటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు.చిన్నారులు ,మహిళల కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అశ్వాపురం,అక్టోబర్10,ప్రభాతవార్త.

మండలంలోని 24గ్రామ పంచాయతీలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు,చిన్నారులు వైభవంగా నిర్వహించారు.గత బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూలపండుగ సంబురాలు గురువారం అటుకుల బతుకమ్మగా,శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మగా,శనివారం నాని బియ్యం బతుకమ్మగా,ఆదివారం అట్ల బతుకమ్మగా,సోమవారం అలిగిన బతుకమ్మగా,మంగళవారం వేపకాయల బతుకమ్మగా,బుధవారం వెన్నముద్దల బతుకమ్మగా తొమ్మిదివ రోజు సద్దుల బతుకమ్మగా వివిధ అవతారాలతో గౌరమ్మ మహిళల నుండి ప్రత్యేకపూజలు అందుకుంది.ఎంగిలిపూల బతుకమ్మ రోజునుండి సద్దుల బతుకమ్మ రోజువరకు అన్నిగ్రామాలలో మహిళలు చిన్నారులు రాత్రివేళలో గౌరమ్మకు వివిధ రకాల బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఉల్లాసంగా,ఉత్సాహంగా కాలం గడిపారు.